


నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
కరీంనగర్
ఆదివారం | డిసెంబర్ 03, 2023 | www.navatelangana.com





భవితవ్యం తేలేది నేడే!

ఉదయం 8గంటల నుంచి ఓట్ల లెక్కింపు ప్రారంభం

- మధ్యాహ్నం 12.30కల్లా అంచనాకు రానున్న ఫలితాలు
- నాలుగు జిల్లా కేంద్రాల్లో కౌంటింగ్ కేంద్రాలకు ఏర్పాట్లు పూర్తి
- లెక్కింపు కేంద్రాల వద్ద మూడెంచల వ్యవస్థతో 144సెక్షన్ అమలు
- తొలుత పోస్టల్‌బ్యాలెట్‌తో లెక్కింపు ప్రారంభం
- ప్రతి టేబుల్‌కు ఒక మైక్రో అబ్జర్వర్, కౌంటింగ్ సూపర్ వైజర్
- ఇప్పటికే హైదరాబాద్ చేరుకున్న కాంగ్రెస్ అభ్యర్థులు
- కౌంటింగ్‌హాళ్లలో 'హస్తం' ఏజెంట్ల నియామకం
- గెలుపు అంచనాల్లో ఎవరిధీమాలో వారు నిమగ్నం

వివరాలు 2 లో...

శాసనసభ ఎన్నికల ఓట్ల లెక్కింపు కోసం ఈసీ కరీంనగర్, పెద్దపల్లి, రాజన్నసిరిసిల్ల, జగిత్యాల జిల్లా కేంద్రాల్లో ఏర్పాట్లు పూర్తి చేసింది. రేపు ఉదయం 8 గంటల నుంచి లెక్కింపు ప్రారంభం కానుండగా, మొదట పోస్టల్ బ్యాలెట్లను, ఆ తర్వాత ఈవీఎంలోని ఓట్లను లెక్కిస్తారు. లెక్కింపు కోసం నియోజకవర్గాల వారీగా 14 చొప్పున టేబుళ్లు,500 కు పైగా పోలింగ్ కేంద్రాలున్న ఆరు నియోజకవర్గాల్లో రెట్టింపు సంఖ్యలో టేబుళ్లను ఏర్పాటు చేశారు. ప్రతి టేబుల్‌కు ఒక మైక్రో అబ్జర్వర్, కౌంటింగ్ సూపర్‌వైజర్, ఇద్దరు అసిస్టెంట్ల చొప్పున సిబ్బందిని నియమించారు. తక్కువ మంది అభ్యర్థులు ఉన్న నియోజకవర్గాల్లో ఉదయం 10.30గంటల వరకే మొదటి ఆధిక్యం తెలిసే అవకాశం ఉండనుంది. లెక్కింపు కేంద్రాల వద్ద మూడెంచెల భద్రత ఏర్పాటు చేయగా.. పరిసరాల్లో 144సెక్షన్ అమల్లో ఉంటుంది. ఏదేమైనా గెలుపు అంచనాలో ఆయా అభ్యర్థులు ఎవరి ధీమాలో వారు ఉండగా.. కాంగ్రెస్ అభ్యర్థులు హైదరాబాద్‌లో మకాం మార్చారు.

నవతెలంగాణ - కరీంనగర్ ప్రాంతీయ ప్రతినిధి

కౌంటింగ్ కేంద్రాన్ని వదిలి వెళ్లకూడదు..

- అబ్జర్వర్ సీఆర్.ప్రసన్న కుమార్



మాట్లాడుతున్న కౌంటింగ్ అబ్జర్వర్ సీఆర్ ప్రసన్న కుమార్

నవతెలంగాణ - కరీంనగర్

ఓట్ల లెక్కంపులో ఉండే సిబ్బంది ఎవరు కూడా లెక్కింపు ముగిసే వరకు కౌంటింగ్ కేంద్రాన్ని వదిలి వెళ్లకూడదని కౌటింగ్ ఆబ్జర్వర్ సీఆర్.ప్రసన్న కుమార్ తెలిపారు. శనివారం కలెక్టరేట్ ఆడిటోరియంలో అసెంబ్లీ ఎన్నికల కౌంటింగ్‌లో పాల్గొనే అకౌంటింగ్ సూపర్‌వైజర్లు, మైక్రో అబ్జర్వర్లు, మాస్టర్ ట్రైనర్లు శిక్షణ కార్యక్రమంలో కౌంటింగ్ అబ్జర్వర్లు సీఆర్.ప్రసన్న, ఎస్‌జె.చౌడ, మనిష్ కుమార్ లోహన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. కౌంటింగ్ హాల్‌లో మైక్రో అబ్జర్వర్లు ఉదయం 6గంటలకు హాజరు కావాలని తెలిపారు. కౌంటింగ్ కేంద్రంలోని ఎలాంటి సెల్‌ఫోన్ లాంటి పరికరాలను తీసుకువెళ్లకూడదని, ఎలాంటి ఇబ్బందులు లేకుండా పోలింగ్ ఏ విధంగా విజయవంతం చేశారో అలాగే కౌంటింగ్‌ను కూడా విజయవంతం చేయాలని సూచించారు. పోస్టల్ బ్యాలెట్‌లను మొదటగా లెక్కించాలని, అనంతరం ఈవీఎం లోని ఓట్లను లెక్కించాలని సూచించారు. ఎలాంటి సమస్యలు తలెత్తకుండా చూడాలని, ఏవైనా సమస్యలు ఎదురైనట్లయితే వెంటనే రిటర్నింగ్ అధికారుల దృష్టికి తీసుకువెళ్లాలని సూచించారు. ఎస్ఆర్ఆర్ కళాశాలలో కౌంటింగ్ ముగిసే వరకు సిబ్బంది ఎవరు కౌంటింగ్ కేంద్రాన్ని వదిలివెళ్లకూడదని తెలిపారు. కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, డిప్యూటీ కలెక్టర్ సదానందం, మార్కెటింగ్ అధికారి పద్మావతి, ఎల్డీఎం ఆంజనేయులు, డీఈఓ జనార్ధన్‌రావు, తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల సిబ్బంది రెండో విడత ర్యాండమైజేషన్ పూర్తి

- కరీంనగర్ జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పమేలా సత్పతి

నవతెలంగాణ - భగత్‌నగర్

నవంబర్ 30న పోలైన అసెంబ్లీ ఎన్నికల ఓట్లను డిసెంబర్ 3 లెక్కించడం కోసం ఎన్నికల సిబ్బంది ర్యాండమైజేషన్ ప్రక్రియ కౌంటింగ్ పరిశీలకులు సిఆర్.ప్రసన్న, ఎస్‌జే చౌడ, మనీష్ కుమార్ లోహన్ సమక్షంలో పూర్తయినట్లు కరీంనగర్ జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పమేలా సత్పతి తెలిపారు. శనివారం ఉదయం కలెక్టరేట్ కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహించిన ఎన్నికల సిబ్బంది ర్యాండమైజేషన్ ప్రక్రియలో కౌంటింగ్ పరిశీలకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డిసెంబర్ 3న ఎస్ఆర్ఆర్ కళాశాలలో కరీంనగర్ జిల్లాలోని కరీంనగర్ 390 పోలింగ్ కేంద్రాల ద్వారా 27 మంది అభ్యర్థుల ఓట్లను లెక్కించడానికి 22 మంది కౌంటింగ్ సూపర్వైజర్లు, 28 మంది కౌంటింగ్ అసిస్టెంట్లు, 22 మంది మైక్రో అబ్సర్వర్‌లు, 16మంది రిజర్వుతో కలుపుకొని మొత్తం 88 మందిని నియమించారు. మానకొండూర్‌కు 316 పోలింగ్ కేంద్రాల ద్వారా 10 మంది అభ్యర్థుల ఓట్లను లెక్కించడానికి 17మంది కౌంటింగ్ సూపర్వైజర్‌లు, 20మంది కౌంటింగ్ అసిస్టెంట్‌లు, 17మంది మైక్రో అబ్జర్వర్లు, 14మంది రిజర్వ్‌తో కలుపుకొని 68 మందిని, హుజూరాబాద్ 305 పోలింగ్ కేంద్రాల ద్వారా 22 మంది అభ్యర్థుల ఓట్లను లెక్కించడానికి 17మంది కౌంటింగ్ సూపర్వైజర్‌లు, 20మంది కౌంటింగ్ అసిస్టెంట్‌లు, 17మంది మైక్రో అబ్జర్వర్లు, 15మంది రిజర్వ్ తో కలుపుకొని 69 మందిని, చొప్పదండి 327 పోలింగ్ కేంద్రాలలో మంది ఓట్లను లెక్కించడానికి 16 మంది కౌంటింగ్ సూపర్వైజర్‌లు, 18మంది కౌంటింగ్ అసిస్టెంట్‌లు, 16మంది మైక్రో అబ్జర్వర్లు, 14మంది రిజర్వ్‌తో కలుపుకొని 64 మందిని మొత్తంగా 305 మందిని నియమించినట్టు తెలిపారు. మొదటగా ఉదయం 8గంటలకు పోస్టల్ బ్యాలెట్ ఓట్లను లెక్కింపు, అనంతరం ఈవీఎంలో పోలైన ఓట్లను లెక్కిస్తారని చెప్పారు. కార్యక్రమంలో నాలుగు నియోజకవర్గాల ఆర్‌ఓలు ప్రఫుల్ దేశాయ్, లక్ష్మికిరణ్, కె.మహేశ్వర్, రాజు, సిపిఓ కొమురయ్య, డీఐఓ శివరాం, డిటిఓ నాగరాజు, జీఎం ఇండస్ట్రీస్ నవీన్, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.



కౌంటింగ్ కేంద్రంలో అభ్యర్థుల వారీగా ఏర్పాటు చేసిన బాక్స్‌లను పరిశీలిస్తున్న కలెక్టర్ పమేలా సత్పతి

భవితవ్యం తేలేది నేడే..!



శాసనసభ ఎన్నికల ఓట్ల లెక్కింపు కోసం ఈసీ కరీంనగర్, పెద్దపల్లి, రాజన్నసిరిసిల్ల, జగిత్యాల జిల్లా కేంద్రాల్లో ఏర్పాట్లు పూర్తి చేసింది. రేపు ఉదయం 8 గంటల నుంచి లెక్కింపు ప్రారంభం కానుండగా, మొదట పోస్టల్ బ్యాలెట్లను, ఆ తర్వాత ఈవీఎంలోని ఓట్లను లెక్కిస్తారు. లెక్కింపు కోసం నియోజకవర్గాల వారీగా 14 చొప్పున టేబుళ్లు,500 కు పైగా పోలింగ్ కేంద్రాలున్న ఆరు నియోజకవర్గాల్లో రెట్టింపు సంఖ్యలో టేబుళ్లను ఏర్పాటు చేశారు. ప్రతి టేబుల్‌కు ఒక మైక్రో అబ్జర్వర్, కౌంటింగ్ సూపర్‌వైజర్, ఇద్దరు అసిస్టెంట్ల చొప్పన సిబ్బందిని నియమించారు. తక్కువ మంది అభ్యర్థులు ఉన్న నియోజకవర్గాల్లో ఉదయం 10.30గంటల వరకే మొదటి ఆధిక్యం తెలిసే అవకాశం ఉండనుంది. లెక్కింపు కేంద్రాల వద్ద మూడెంచెల భద్రత ఏర్పాటు చేయగా.. పరిసరాల్లో 144సెక్షన్ అమల్లో ఉంటుంది. ఏదేమైనా గెలుపు అంచనాలో ఆయా అభ్యర్థులు ఎవరి ధీమాలో వారు ఉండగా.. కాంగ్రెస్ అభ్యర్థులు హైదరాబాద్‌లో మకాం మార్చారు.

నవతెలంగాణ - కరీంనగర్ ప్రాంతీయ ప్రతినిధి

ఉదయం 8గంటల నుంచి ఓట్ల లెక్కింపు ప్రారంభం

- మధ్యాహ్నం 12.30కల్లా అంచనాకు రానున్న ఫలితాలు
- నాలుగు జిల్లా కేంద్రాల్లో కౌంటింగ్ కేంద్రాలకు ఏర్పాట్లు పూర్తి
- లెక్కింపు కేంద్రాల వద్ద మూడెంచల వ్యవస్థతో 144సెక్షన్ అమలు
- తొలుత పోస్టల్‌బ్యాలెట్‌తో లెక్కింపు ప్రారంభం
- ప్రతి టేబుల్‌కు ఒక మైక్రో అబ్జర్వర్, కౌంటింగ్ సూపర్ వైజర్
- ఇప్పటికే హైదరాబాద్ చేరుకున్న కాంగ్రెస్ అభ్యర్థులు
- కౌంటింగ్‌హాళ్లలో 'హస్తం' ఏజెంట్ల నియామకం
- గెలుపు అంచనాల్లో ఎవరిధీమాలో వారు నిమగ్నం

పోలింగ్ కేంద్రాల వద్ద మూడెంచల భద్రత

అసెంబ్లీ ఎన్నికల ఓట్ల లెక్కింపు నేడు ఉదయం నుంచి జరగనున్న నేపథ్యంలో ఆయా కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ ఘటనలూ చోటుచేసుకోకుండా, ప్రజల శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా నాలుగు జిల్లాల్లో మూడెంచల పోలీసు బందోబస్తును రామగుండం, కరీంనగర్ కమిషనరేట్లు, జగిత్యాల, సిరిసిల్ల ఎస్పీ అధికారులు ఏర్పాటు చేశారు. సాధారణంగా ఓట్ల లెక్కింపు ప్రక్రియలో చివరి రౌండ్లలో ఉత్కంఠగా ఉండే అవకాశం ఉంటుంది. లెక్కింపు కేంద్రాల వద్ద ఆయా పార్టీ శ్రేణులు గుమిగూడే అవకాశం ఉంటుంది. గెలుపొందిన పార్టీ అభ్యర్థులు విజయోత్సవర్యాలీలు, ఇదే సమయంలో ప్రతికారదాడులు జరిగే అవకాశాలూ ఉంటాయి. ఈ నేపథ్యంలో రెండు కమిషనరేట్ల పరిధిలో 144 సెక్షన్ ఆఫ్ సీఆర్‌పీసీ అమలు చేస్తున్నట్టు సీపీలు అభిషేక్ మొహంతి, రెమా రాజేశ్వరీలు ప్రకటించారు. ఆదివారం ఉదయం 6గంటల నుంచి సోమవారం ఉదయం ఉదయం 6గంటల వరకు అమల్లో ఉంటుందని తెలిపారు. ఈ ఉత్తర్వుల ప్రకారం ఐదుగురికి మించి గుమికూడరాదని తెలిపారు. ఏదైనా చట్టపరిధిలోని కారణంచేత, సమావేశ పడవలసిన అవసరం ఏర్పడితే సంబంధిత అధికారి ముందస్తు అనుమతి తప్పనిసరి అని తెలిపారు ముఖ్యంగా కౌంటింగ్ కేంద్రాల వద్ద ఎటువంటి ర్యాలీలకూ, బాణాసంచా కాల్చేందుకు అనుమతి లేదని పేర్కొన్నారు. ఈవీఎంలు భద్రపరిచిన స్ట్రాంగ్ రూముల వద్ద భారీ భద్రతను ఏర్పాటు చేశారు. స్థానిక పోలీసులు సహా ఆర్మ్‌డ్ రిజర్వ్, కేంద్ర బలగాలతో స్ట్రాంగ్‌రూమ్స్‌వద్ద బందోబస్తు ఏర్పాటు చేశారు

జగిత్యాల వీఆర్కే కాలేజీలో లెక్కింపు ప్రక్రియ....

జగిత్యాల, కోరుట్ల, ధర్మపురి నియోజకవర్గాల శాసనసభ ఓట్ల లెక్కింపు కోసం వీఆర్కే ఇంజినీరింగ్ కళాశాలలో ఏర్పాట్లు పూర్తి చేశారు. ఈ జిల్లాలోని మూడు నియోజకవర్గాల్లో పోలైన పోస్టల్ బ్యాలెట్ వివరాలు చూస్తే జగిత్యాల నియోజకవర్గంలో 1,413, కోరుట్లలో 1,121, ధర్మపురిలో 807 పోస్టల్ బ్యాలెట్లు ఉన్నాయి. అత్యవసర సర్వీసులకు సంబంధించిన ఓట్లు జగిత్యా లలో 23, ధర్మపురిలో 9 పోలయ్యాయి. వద్దులు, దివ్యాంగులకు సంబంధించిన ఓట్లు 1,121 ఓట్లు పోలయ్యాయని తెలిపారు. పోస్టల్, అత్యవసర విభాగాల ఓట్ల లెక్కింపు అనంతరం ఈవీఎంల ఓట్లు లెక్కింపు ప్రారంభం కానుంది. ప్రతి నియోజకవర్గానికి వేర్వేరుగా లెక్కింపు కేంద్రాలు ఏర్పాటు చేయగా ఒక్కో కేంద్రంలో 14 టేబుళ్లు ఏర్పాటు చేశారు. జగిత్యాల, కోరుట్ల నియోజకవర్గాల ఓట్ల లెక్కింపు 19 రౌండ్లు చొప్పున, జగిత్యాల 20 రౌండ్లలో పూర్తవుతుందని కలెక్టర్ షేక్ యాస్మిన్‌బాషా తెలిపారు. ఈ జిల్లాలో ప్రతి నియోజకవర్గానికి 25 మంది మైక్రో అబ్జర్వర్లు, 25 మంది సూపర్వైజర్లు, 25 మంది సహాయకులు, 150 మంది సిబ్బందిని నియమించారు.

సిరిసిల్లలోని బద్దెనపల్లిలో లెక్కింపు కేంద్రం...

రాజన్న సిరిసిల్ల జిల్లాలోని తంగళ్ళపల్లి మండలం బద్దెనపల్లి గ్రామంలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల వేదికగా సిరిసిల్ల, వేములవాడ నియోజకవర్గాలకు సంబంధించి ఓట్ల లెక్కింపునకు వేర్వేరుగా కేంద్రాలు ఏర్పాటు చేశారు. సిరిసిల్ల, వేములవాడ అసెంబ్లీనియోజకవర్గాలకు అదే పాఠశాలలో వేరు వేరు కౌంటింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఒక్కో నియోజకవర్గంలో 14 చొప్పున టేబుళ్లు ఏర్పాటు చేశారు. పోస్టల్ బ్యాలెట్ కు సంబంధించి వేములవాడ అసెంబ్లీ నియోజకవర్గం కు 3 టేబుళ్లు, సిరిసిల్ల నియోజకవర్గానికి 4టేబుళ్లు ఏర్పాటు చేశారు. ఒకే రౌండ్‌లో లెక్కింపును పూర్తి చేయనున్నారు. ప్రతి టేబుల్ వద్ద కౌంటింగ్ సూపర్వైజర్, కౌంటింగ్ అసిస్టెంట్, మైక్రో అబ్జర్వర్ ఒక బందంగా విధులు నిర్వహిస్తారు. సిరిసిల్ల అసెంబ్లీ నియోజకవర్గంలో 21 రౌండ్లు, వేములవాడ అసెంబ్లీ నియోజకవర్గంలో 19 రౌండ్ల లో ఈవీఎంలలో నీ ఓట్ల లెక్కింపు ప్రక్రియ పూర్తి చేస్తారు.

నవంబర్ 30న ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని 13 అసెంబ్లీ నియోజకవర్గాల వారీగా ఉన్న ఓటర్ల సంఖ్య, పోలైన ఓట్ల వివరాలు, నమోదైన ఓటింగ్ శాతం వివరాలు

నియోజకవర్గం	మొత్తం ఓటర్లు సంఖ్య				ఓటు వినియోగించుకున్నవారు				
	పురుషులు	మహిళలు	ఇతరులు	మొత్తం	పురుషులు	మహిళలు	ఇతరులు	మొత్తం	ఓటింగ్‌శాతం
కరీంనగర్	177893	177117	44	355054	112025	112458	21	224504	63.23
మానకొండూర్	108846	112766	1	221613	91497	92915	1	184413	83.21
హుజూరాబాద్	121809	127743	6	249558	102194	105410	5	205017	84.66
హుస్నాబాద్	119761	122412	4	242177	101937	103079	1	205017	84.66
చొప్పదండి	113050	119933	7	232990	85538	95655	1	181194	77.77
సిరిసిల్ల	119663	124756	7	244426	90110	98088	4	188202	77.00
వేములవాడ	106890	115331	30	222251	78248	96062	11	174321	78.43
జగిత్యాల	111720	119728	20	231468	78920	95651	13	174584	75.42
ధర్మపురి	111172	115702	6	226880	84111	96338	2	180451	79.54
కోరుట్ల	115027	125824	4	240855	80353	101785	2	182140	75.62
పెద్దపల్లి	126046	128212	8	254266	103531	103864	2	207397	81.57
రామగుండం	111200	109794	25	221019	76830	75022	13	151865	68.71
మంథని	116707	119716	19	236442	97062	98565	8	195635	82.74

కరీంనగర్ ఎస్సార్ఆర్ కళాశాలలో....

కరీంనగర్ జిల్లా కేంద్రంలోని ఎస్ ఆర్ ఆర్ కళాశాలలో ఓట్ల లెక్కింపు కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఈ మేరకు కరీంనగర్ నియోజకవర్గానికి సంబంధించి 390 పోలింగ్ కేంద్రాల ద్వారా 27 మంది అభ్యర్థుల ఓట్లను లెక్కించడానికి 22 మంది కౌంటింగ్ సూపర్వైజర్లు , 28 మంది కౌంటింగ్ అసిస్టెంట్లు , 22 మంది మైక్రో అబ్సర్వర్‌లు 16 రిజర్వు తో కలుపుకొని మొత్తం 88 మందిని నియమించారు. మానకుండూర్ నియోజకవర్గానికి సంబంధించి 316 పోలింగ్ కేంద్రాల ద్వారా 10 మంది అభ్యర్థుల ఓట్లను లెక్కించడానికి 17 మంది కౌంటింగ్ సూపర్వైజర్ లు 20 మంది కౌంటింగ్ అసిస్టెంట్ లు, 17 మందిమైక్రో అబ్జర్వర్లను 14 గురు రిజర్వ్ తో కలుపుకొని 68 మందిని ఏర్పాటు చేశారు. హుజూరాబాద్ 305 పోలింగ్ కేంద్రాల ద్వారా 22 మంది అభ్యర్థుల ఓట్లను లెక్కించడానికి 17 మంది కౌంటింగ్ సూపర్వైజర్ లు 20 మంది కౌంటింగ్ అసిస్టెంట్ లు, 17 మందిమైక్రో అబ్జర్వర్లను 15గురు రిజర్వ్ తో కలుపుకొని 69 మందిని, చొప్పదండి నియోజకవర్గానికి సంబంధించి 327 పోలింగ్ కేంద్రాలలో మంది ఓట్లను లెక్కించడానికి 16 మంది కౌంటింగ్ సూపర్వైజర్ లు 18 మంది కౌంటింగ్ అసిస్టెంట్ లు, 16 మందిమైక్రో అబ్జర్వర్లను 14 మంది రిజర్వ్ తో కలుపుకొని 64 మందిని మొత్తంగా 305 మందిని నియమించారు.

'న్యాయవాదుల సదస్సును విజయవంతం చేయాలి'

నవతెలంగాణ - వేములవాడ

ఈ నెల 10న హైదరాబాద్‌లోని మాసబ్ ట్యాంక్ జవహర్ నెహ్రూ ఫైన్ ఆర్ట్స్ యూనివర్సిటీ ఆడిటోరియం నిర్వహించే 3వ జాతీయ న్యాయవాదుల సదస్సును విజయవంతం చేయాలని వేములవాడ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు పెంట రాజు, ఎజిపి సదానందం కోరారు. శనివారం కోర్టు అసోసియేషన్‌లో సదస్సు కరపత్రాన్ని రాష్ట్ర నాయకులు ఐలుపిఎ ప్రెసిడెంట్ పొన్నం దేవరాజ్ గౌడ్. ఎంవి.కృష్ణారెడ్డి, మెడిచేల్మెల సుమలత, లక్ష్మి సురేష్, ప్రసాద్, తిరుపతి ఆధ్వర్యంలో కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జాతీయ సదస్సుకు సుప్రీంకోర్టు విశ్రాంతి న్యాయవాది జస్టిస్ సుదర్శన్ రెడ్డి, తెలంగాణ హైకోర్టు విశ్రాంతి న్యాయమూర్తి, ఓబి జాతీయ కమిషన్ చైర్మన్ జస్టిస్ ఈశ్వరయ్య, మోకా సత్తిబాబు, సీనియర్ జర్నలిస్ట్ సతీష్ చంద్ర, కర్ణాటక హైకోర్టు సీనియర్ తెలంగాణ బార్ కౌన్సిల్ వైస్ ప్రెసిడెంట్ కే.సునీల్ గౌడ్ తదితరులు పాల్గొంటారన్నారని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున న్యాయవాదులు విచ్చేసి విజయవంతం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వేములవాడ సీనియర్ న్యాయవాదులు తిరుమలగౌడ్, బొడ్డు గంగరాజు, నార్మట రమేష్, సుంకపట నవీన్, బీమా మహేష్‌బాబు, నాగుల సంపత్, పార్లపెల్లి అంజయ్య, పోతూరి అనిల్ కుమార్, నాయిూమా నాసారి పాల్గొన్నారు.



కరపత్రాన్ని విడుదల చేస్తున్న న్యాయవాదులు

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
3
కరీంనగర్-రాజన్న సిరిసిల్ల
ఆదివారం | డిసెంబర్ 03, 2023 | www.navatelangana.com

పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత

నవతెలంగాణ - సిరిసిల్ల టౌన్

పర్యావరణ పరిరక్షణ మన అందరి బాధ్యత అని బెటాలియన్ కమాండెంట్ యస్.శ్రీనివాసరావు అన్నారు. సిరిసిల్ల మున్సిపల్ పరిధి సర్దాపూర్‌లోని 17వ పోలీస్ బెటాలియన్లో హరితహారం కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటారు. ఈ సందర్భంగా బెటాలియన్ కమాండెంట్ మాట్లాడుతూ మానవాళి మనుగడకు మొక్కలు ఎంతో దోహదం చేస్తాయని, ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలని, నాటిన మొక్కలను పరిరక్షించాలన్నారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కమాండెంట్లు ఎ.జయప్రకాష్ నారాయణ, యమ్.పార్థసారథిరెడ్డి, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



మొక్కలు నాటుతున్న బెటాలియన్ అధికారులు

ఓపెన్ స్కూల్ ప్రవేశాల గడువు పెంపు

నవతెలంగాణ - భగత్‌నగర్

2023-24 విద్యాసంవత్సరానికి గాను తెలంగాణ ఓపెన్ స్కూల్ ప్రవేశాల గడువును అధికారులు మరోసారి పొడిగించారు. ఈ నెల 11 వరకు దరఖాస్తు చేసుకోవచ్చని ఓపెన్ స్కూల్ డైరెక్టర్ పీవీ శ్రీహరి తెలిపారు. పదో తరగతి, ఇంటర్మీడియట్ కోర్సుల్లో ప్రవేశాలు పొందే వారు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు. వివరాలకు www.telanganaopenschool.org వెబ్‌సైట్‌ను సందర్శించాలన్నారు.

రాష్ట్రస్థాయి క్రికెట్ పోటీలకు చొప్పదండి బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థి ఎంపిక



నవతెలంగాణ - చొప్పదండి

రాష్ట్రస్థాయి క్రికెట్ పోటీలకు చొప్పదండి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థి ఎంపికైనట్లుగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రాజిరెడ్డి తెలిపారు. నవంబర్ 24న సెంటనరీ కాలనీలో జరిగిన కరీంనగర్ ఉమ్మడి జిల్లా స్థాయి పోటీల్లో కరీంనగర్ జిల్లా తరపున పాఠశాలకు చెందిన పదోతరగతి విద్యార్థి ఎం.సూర్యతేజ పాల్గొని అత్యుత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి క్రికెట్ పోటీలకు ఎంపికయ్యాడు. ఈ నెల 5న గద్వాల్‌లో జరిగే రాష్ట్రస్థాయి ఎస్‌జిఎఫ్ అండర్ 17 బాలుర క్రికెట్ పోటీలలో ఉమ్మడి కరీంనగర్ జిల్లా జట్టు నుంచి ఎంపికై పాల్గొననున్నట్లు తెలిపారు. ఎంపికైన విద్యార్థి సూర్యతేజను పాఠశాల ప్రధానోపాధ్యాయులడ వైద్యుల రాజిరెడ్డి, శిక్షణ ఇచ్చిన పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ కోమురోజు కృష్ణ, ఎస్ఎంసి చైర్మన్ ఒరుగంటి మమత, ఉపాధ్యాయులు అభినందించారు.

రాష్ట్ర స్థాయి పోటీలకు కోరా విద్యార్థులు



నవతెలంగాణ - కరీంనగర్

పెద్దపల్లి జిల్లా యైటింక్లైన్ కాలనీ అంబేద్కర్ స్టేడియంలో జరిగిన డాడ్జ్ బాల్ టోర్నమెంట్‌లో కరీంనగర్ జిల్లాకు చెందిన కోరా ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు పాల్గొని ప్రతిభ కనబర్చారు. రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన కౌశిక్, రిషి, అభినయ్, అక్షితసాయి, గీతిక, శ్రీనిధి, హారిక, పూజితను పాఠశాల చైర్మన్ మహిపాల్‌రెడ్డి, డైరెక్టర్లు వరప్రసాద్, రాంరెడ్డి, సింహాచలం హరికృష్ణ, వంగల సంతోష్ రెడ్డి పుష్పగుచ్ఛంతో అభినందించారు. తగిన శిక్షణ ఇచ్చిన పీఈటీ దుర్గరాజుని, విద్యార్థుల తల్లిదండ్రులను యాజమాన్యం అభినందించింది.

సెయింట్‌జార్జ్ సీబీఎస్‌ఈలో ఆల్ఫాబెట్ జంగల్



నవతెలంగాణ - కొత్తపల్లి

కరీంనగర్ విద్యానగర్‌లోని సెయింట్‌జార్జ్ నినోస్ బ్లాక్ (సీబీఎస్ఈ)లో ఆల్ఫాబెట్ జంగల్ నిర్వహించారు. ఇందులో భాగంగా విద్యార్థులు 'ఏ' నుంచి 'జెడ్' వరకు గల జంతువుల వేషధారణలో వచ్చారు. విద్యార్థులకు చాలా సులువుగా ఆల్ఫాబెట్స్, జంతువుల పేర్లు గుర్తుండడం జరుగుతుందని కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మెన్ డాక్టర్ పి.ఫాతిమారెడ్డి మాట్లాడుతూ.. ఆల్ఫాబెట్ జంగల్ అనేది ఒక కొత్త, అద్భుతమైన కార్యక్రమం అని అన్నారు. విద్యార్థులు బహు చక్కగా ఆనందించారు, నేర్చుకున్నారు అని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జి సంధ్య ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ప్రపంచ తెలుగు సాహిత్య కళా ఉత్సవాల కరపత్రాలు ఆవిష్కరణ..



నవతెలంగాణ - ఎల్లారెడ్డిపేట

శ్రీశ్రీ కళావేదిక ప్రతిష్టాత్మకంగా నిర్వహించబోయే 30 గంటలా 30నిమిషాలా 30 సెకన్ల నిరంతర కవితా పఠన, కళల ప్రదర్శన కార్యక్రమం కరపత్రాలను ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో శనివారం కళావేదిక జిల్లా అధ్యక్షుడు కట్ల శ్రీనివాస్ ఆధ్వర్యంలో గాయత్రి డిగ్రీ, పీజీ కళాశాల డైరెక్టర్ ఏలూరు రాజయ్య, కళాశాల ప్రిన్సిపాల్ పి నాగేంద్రరావు, కళాశాల ఉపన్యాసకులు ఆవిష్కరించారు. శ్రీశ్రీ కళావేదిక అంతర్జాతీయ చైర్మన్, ప్రపంచ తెలుగు సాహితీ సాంస్కృతిక అకాడమీ చైర్మన్ డాక్టర్ కత్తిమండ ప్రతాప్ సారథ్యంలో, జాతీయ కన్వీనర్ కొల్లి రమావతి ఆధ్వర్యంలో ఈ నెల 16, 17 తేదిలల్లో పశ్చిమ గోదావరి జిల్లా, తాడేపల్లి గూడెం బుద్దాల కన్వెన్షన్ హాల్ నందు నిర్వహించడం జరుగుతుందని కళావేదిక జిల్లా అధ్యక్షుడు కట్ల శ్రీనివాస్ తెలిపారు. ఈ కార్యక్రమానికి సాహితీవేత్తలు పెద్ద ఎత్తున పాల్గొని ఈ ప్రపంచ రికార్డు కవిసమ్మేళనంలో పాల్గొనాలని కోరారు. కళాశాల ఉపన్యాసకుడు, శ్రీశ్రీ కళావేదిక రాజన్నసిరిసిల్ల జిల్లా అధ్యక్షుడు కట్ల శ్రీనివాస్‌ను అభినందించారు.

'గెలిచేది కాంగ్రెస్ పార్టీయే'

నవతెలంగాణ - బోయినిపల్లి

బోయినిపల్లి మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వన్నెల రమణరెడ్డి విలేకరుల సమావేశం నిర్వహించి మాట్లాడారు. అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ 70 సీట్లకు పైగా గెలిచి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయబోతున్నదని ధీమా వ్యక్తంచేశారు. చొప్పదండి కాంగ్రెస్ అభ్యర్థి మేడిపల్లి సత్యం అధిక మెజారిటీతో గెలబోతున్నాడని అన్నారు. ఆయనవెంట నాయకులు భీమ్‌రెడ్డి మహేశ్వర్‌రెడ్డి, నిమ్మ వినోద్, నాగుల వంశీ, శాలివాహన శ్రీనివాస్, ఎల్లేష్ ఉన్నారు.

నేడు మద్యం, కల్లు దుకాణాలు బంద్

ఎక్సైజ్ సిఐ చంద్రశేఖర్



నవతెలంగాణ - ఎల్లారెడ్డిపేట

ఎన్నికల కౌంటింగ్ ప్రశాంతంగా జరగడం కోసం ఎన్నికల కమిషనర్ ఆదేశాల మేరకు జిల్లా కలెక్టర్ ఉత్తర్వులను అనుసరించి ఎల్లారెడ్డిపేట ఎక్సైజ్ పరిధిలోని మద్యం దుకాణాలు, కల్లు దుకాణాలు బంద్ పాటించాలని ఎక్సైజ్ సిఐ ఎంపిఆర్ చంద్రశేఖర్ ఆదేశాలు జారీచేశారు. ఎక్సైజ్ సూపరింటెండెంట్ పంచాక్షరి సూచనల ప్రకారం ఎక్సైజ్ స్టేషన్ ఎల్లారెడ్డిపేట పరిధిలోని 14 మద్యం దుకాణాలను, కల్లు దుకాణాలను కౌంటింగ్ ముగిసే వరకు బంద్ పాటించేందుకు సీల్‌వేసినట్టు తెలిపారు.

అప్పుల బాధతో వృద్ధుడు ఆత్మహత్య

నవతెలంగాణ - కోనరావుపేట

అప్పుల బాధతో ఓ వృద్ధుడు ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్న సంఘటన రాజన్న సిరిసిల్ల జిల్లా కొలనూర్ శివారులో జరిగింది. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. సిరిసిల్ల పట్టణంలోని చిన్న బోనాలకు చెందిన ముద్దం రాములు (60) 30 ఏండ్లుగా గొర్రెలు, మేకల వ్యాపారం చేస్తూ కుటుంబంతో జీవిస్తున్నాడు. రాములుకు భార్య నర్సవ్వ, కుమారుడు శ్రీకాంత్, ఇద్దరు కూతుళ్లు ఉన్నారు. అందరికీ పెండ్లిలు అయ్యాయి. రాములుకు వ్యాపారంలో తీవ్రంగా నష్టపోయాడు. దీంతో అప్పులు తీర్చే మార్గం లేక తీవ్ర మనోవేదనకు గురై శుక్రవారం సాయంత్రం మండలంలోని కొలనూర్ శివారులో మామిడిచెట్టుకు ఉరేసుకున్నాడు. స్థానికులు గమనించి కుటుంబసభ్యులకు సమాచారం అందించారు. విషయం తెలుసుకున్న కోనరావుపేట పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని పరిశీలించారు. మృతదేహాన్ని కిందికి దించి పోస్ట్‌మార్టం నిమిత్తం సిరిసిల్ల ఏరియా హాస్పిటల్‌కు తరలించారు.

ఇంగ్లీష్ నోట్స్ ఆవిష్కరణ, ఉచితంగా పంపిణీ

నవతెలంగాణ - కరీంనగర్



నోట్స్ ఆవిష్కరిస్తున్న డాక్టర్ అనంతం

కరీంనగర్ జిల్లా కేంద్రంలోని వివేకానంద డిగ్రీ, పీజీ కళాశాలలో ఆంగ్ల అధ్యాపకుడిగా పని చేస్తున్న 'హమ్' స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపకుడు ధనపురి సాగర్ తయారు చేసిన డిగ్రీ మూడో సెమిస్టర్ నోట్స్‌ను ప్రభుత్వ మహిళ డిగ్రీ, పీజీ కాలేజ్ రిటైర్డ్ ప్రిన్సిపల్ డాక్టర్ అనంతం సీతారాంపూర్‌లోని తన స్వగృహంలో ఆవిష్కరించినట్లు సాగర్ తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్ అనంతం మాట్లాడుతూ.. శాతవాహన యూనివర్సిటీ పరిధిలోని డిగ్రీ కళాశాలలో 3వ సెమిస్టర్ చదువుతున్న విద్యార్థులకు ఈ నోట్స్ ఎంతో ఉపయోగపడుతుందని, సులభంగా అర్థం చేసుకొని పరీక్షలలో ఉత్తమ మార్కులు పొందుటకు దోహదం చేస్తుందని తెలిపారు. ఆంగ్ల అధ్యాపకుడు ధనపురి సాగర్ మాట్లాడుతూ..తమ సంస్థ పక్షాన ఈ నోట్స్‌ను ఉచితంగా అందజేయడానికి ఏర్పాట్లు చేశామని తెలిపారు. అలాగే దూర ప్రాంత విద్యార్థులు ఈ నోట్స్‌ను పొందాలంటే 8885549467 నెంబర్‌కు వాట్సాప్ ద్వారా కోరితే వారికి పీడీఎఫ్ రూపంలో పంపించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ అనంతం, డాక్టర్ గుండా శ్రీనివాస్, ఆంగ్ల అధ్యాపకులు గుమ్మడి కుమారస్వామి, కుంటాల శ్రీనివాస్, జె.రమణ, మునిగోపాల్, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ వైపే తెలంగాణ ప్రజల మొగ్గు

ప్రజామిత్ర రాష్ట్ర అధ్యక్షుడు కొరివి వేణుగోపాల్

నవతెలంగాణ-కరీంనగర్



అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ వైపు ప్రజలు మొగ్గు చూపారని ప్రజామిత్ర ప్రోగ్రెసివ్ డెమొక్రటిక్ ఫ్రంట్ రాష్ట్ర అధ్యక్షుడు కొరివి వేణుగోపాల్ అన్నారు. శనివారం ఆయన నివాసంలో మీడియాతో మాట్లాడుతూ.. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడడం ఖాయమన్నారు. అవినీతి నిరంకుశ, కుటుంబ, పెత్తన ప్రభుత్వంపై విసుగు చెందిన తెలంగాణ ప్రజలు కాంగ్రెస్సే సరైన న్యాయం చేస్తుందని భావించి కాంగ్రెస్ వైపు ఓటర్లు మొగ్గు చూపారని తెలిపారు.

నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు

సైదాపూర్ ఎస్సై జన్ను ఆరోగ్యం



నవతెలంగాణ - సైదాపూర్

ఆదివారం ఓట్ల లెక్కింపు సందర్భంగా ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు 144 సెక్షన్ అమల్లో ఉంటుందని ఎస్ఐ జన్ను ఆరోగ్యం తెలిపారు. మండలంలో ఎలాంటి ర్యాలీలు నిర్వహించకూడదని, డీజేలు, బాణసంచా కాల్చడం నిషేధం ఉంటుందన్నారు. నలుగురి కంటే ఎక్కువ మంది గుమికూడి ఉండొద్దని, ఎటువంటి రెచ్చగొట్టే ప్రసంగాలు చేయరాదన్నారు. రిజల్ట్ తర్వాత ఎలక్షన్ కమిషన్ అనుమతితో మాత్రమే విజయోత్సవం ర్యాలీ నిర్వహించుకోవాలని సూచించారు. నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.

డిపాజిట్ గల్లంతు అంటే ఏంటో తెలుసా.?

నవతెలంగాణ - భగత్‌నగర్

ఎన్నికల ఫలితాల సమయంలో తరచూ వినబడే మాట 'డిపాజిట్ గల్లంతు'. దీని అర్థమేంటన్న సందేహం చాలామందికే వచ్చి ఉంటుంది. నామినేషన్ వేస్తున్న సమయంలో జనరల్ కేటగిరీ అభ్యర్థులు రూ.10వేలు, ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులు రూ.5 వేలు డిపాజిట్ చేయాల్సి ఉంటుంది. ఆయా అభ్యర్థుల నియోజకవర్గాల్లో పోలైన మొత్తం ఓట్లలో ఆరో వంతుకు మించి ఓట్లు పడిన వారికి డిపాజిట్ తిరిగిస్తారు. అంతకంటే తక్కువ పడితే డిపాజిట్ ఇక దక్కదు.

ఓట్ల లెక్కింపుకు పటిష్ట బందోబస్తు

- జిల్లాలో 144 సెక్షన్
- జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్


బందోబస్తు ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్న ఎస్పీ

నవతెలంగాణ-జగిత్యాల టౌన్

శాసనసభ ఎన్నికల ఓట్ల లెక్కింపు సందర్భంగా పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశామని జిల్లా ఎస్పీ సన్‌ప్రీత్ సింగ్ అన్నారు. ఓట్ల లెక్కింపు సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా మూడంచెల భద్రత నిర్వహిస్తున్నామని తెలిపారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా 144 సెక్షన్ అమలు చేస్తున్నామని తెలిపారు. 144 సెక్షన్ ఉదయం 6 గంటల నుంచి సోమవారం ఉదయం 6 గంటల వరకు అమలులో ఉంటుందని తెలిపారు. 144 సెక్షన్ అమలులో ఉన్నప్పుడు ధర్నాలు,రాస్తారోకోలు, ఊరేగింపులు, టపాకాయలు కాల్చడం, సభలు, సమావేశాలు, విజయోత్సవ ర్యాలీలు పూర్తిగా నిషేధమని వాటిని నిర్వహించకూడదని తెలిపారు. నిబంధనలను ఉల్లంఘించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఓట్ల లెక్కింపు కేంద్రమైన వీఆర్కే కళాశాల పరిసర ప్రాంతాలను డాగ్‌స్క్వాడ్, బాంబు డిస్పోజల్ స్క్వాడ్‌తో తనిఖీలు నిర్వహిస్తామని పేర్కొన్నారు. అభ్యర్థులు, ఏజెంట్లు, లెక్కింపునకు హాజరయ్యే అధికారులు నిషేధిత వస్తువులు అయిన అగ్గిపెట్టెలు, లైటర్, ఇంక్ బాటల్స్, పేలుడు కారణం అయ్యే ఎలాంటి వస్తువులను లెక్కింపు కేంద్రాల్లోకి తీసుకురాకూడదని తెలిపారు. ఎలక్షన్ కమిషన్ ద్వారా జారీ చేయబడిన గుర్తింపు కార్డులు ఉన్న వారిని మాత్రమే లెక్కింపు కేంద్రంలోకి అనుమతి ఉంటుందన్నారు.

వాహనాదారులకు ముఖ్య గమనిక....

ఎన్నికల కౌంటింగ్ ముగిసేవరకు జనరల్ ట్రాఫిక్,సామాన్య ప్రజలకు ఈ రోడ్డు మార్గం నుంచి అనుమతించబడదన్నారు. కరీంనగర్ నుంచి జగిత్యాలకు వచ్చే వాహనాలను నూకపల్లి ఎక్స్ రోడ్ వద్ద మళ్లింపు చేసి రామన్నపేట పోతారం మీద జగిత్యాలకు దారి మళ్లించడం జరుగుతుందన్నారు. జగిత్యాల నుంచి కరీంనగర్ కు వెళ్లే భారీ వాహనాలను ధరూర్ బైపాస్ మీదుగా గొల్లపల్లి, ధర్మారంకు దారి మళ్లించడం జరుగుతుందన్నారు. కౌంటింగ్ సంబంధించిన విధులు నిర్వహణ కోసం వచ్చే వాహనాదారులు తమకు కేటాయించిన పార్కింగ్ స్థలంలోనే తమ వాహనాలను పార్కింగ్ చేయగలరని ఎస్పీ సూచించారు.

నూతన కార్యవర్గం ఎన్నిక

నవతెలంగాణ-రాయికల్




మండల వ్యాప్తంగా పలు ప్రింట్,ఎలక్ట్రానిక్ మీడియా సంస్థల్లో పనిచేస్తున్న జర్నలిస్టుల జాయింట్ యాక్షన్ కమిటీని పట్టణంలోని శివాజీ రెడ్డి గార్డెన్‌లో ఏక గ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా వాసరి రవి, ఉపాధ్యక్షులుగా నాగిరెడ్డి రఘుపతి, చింతకుంట సాయికుమార్,ప్రధాన కార్యదర్శిగా కడకుంట్ల జగదీశ్వర్, కోశాదికారి మచ్చ శేఖర్, సంయుక్త కార్యదర్శిగా గంగాధరి సురేష్, సాంస్కృతిక కార్యదర్శిగా ఎద్దండి ముత్యపు రాజురెడ్డి, గౌరవ సలహాదారులుగా సింగిడి శంకర్, నాగమల్ల శ్రీకర్,పటేల్ నరేంధర్, బొమ్మ కంటి రమణ, బొంగొని శ్రీనివాస్,సయ్యద్ రసూల్‌లను ఎన్నుకున్నారు.

ఎమ్మెల్యే పరామర్శ


పరామర్శిస్తున్న ఎమ్మెల్యే సంజయ్

నవతెలంగాణ-జగిత్యాల టౌన్

జగిత్యాల శాసనసభ్యుడు ఎమ్మెల్యే సంజయ్‌కుమార్ గన్‌మెన్ సాజిద్ మామ మమ్మద్ ఖాసీం అనారోగ్యంతో మృతి చెందగా ఎమ్మెల్యే సంజయ్‌కుమార్ వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపి పరామర్శించారు.

సీనియర్ సిటిజన్స్‌కు సన్మానం



నవ తెలంగాణ-జగిత్యాల టౌన్

సీనియర్ సిటిజన్స్ ఓటింగ్ శాతం పెంపుకు కలెక్టర్ షేక్ యాస్మిన్ భాషా సూచనల మేరకు కృషి చేసిన తెలంగాణ అల్ సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ ప్రతినిధులను జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. శనివారం అసోసియేషన్ జిల్లా కార్యలయంలో 80 ఏళ్ల పైబడిన అనారో గ్యంతో, నడువ లేని వృద్ధులకు దరఖాస్తు చేసుకోవడం పై, 60 ఏళ్ల పైబడిన సీనియర్ సిటిజన్ల ఓటింగ్ శాతం పెంపుకు జిల్లా, డివిజన్, మండల కేంద్రాల్లో గ్రామాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించి జిల్లాలో అత్యధిక ఓటింగ్ శాతం పెంపుకు కృషి చేసిన సీనియర్ సిటిజన్లను శాలువాలు కప్పి, ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సిటిజన్స్ రాష్ట్ర కార్యదర్శి,జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్‌కుమార్, ప్రధాన కార్యదర్శి గౌరిశెట్టి విశ్వనాథం, కోశాధికారి వెలుముల ప్రకాష్ రావు, ఉపాధ్యక్షుడు బొల్లం విజయ్, పి.హన్మంత్ రెడ్డి, ఆర్గనైజింగ్ కార్యదర్శులు పూసాల ఆశోక్ రావు, కొయ్యడ సత్యనారాయణలు పాల్గొన్నారు.

అభ్యర్థుల భవితవ్యం తేలేది నేడే

- ఈవీఎంలలో అభ్యర్థుల భవితవ్యం
- లెక్కలతో మునిగి తేలుతున్న అభ్యర్థులు



నవతెలంగాణ-కోరుట్ల

నవంబర్ 30 న జరిగిన తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ ముగియడంతో అభ్యర్థుల భవితవ్యం బ్యాలెట్ బాక్స్‌ల్లో నిక్షిప్తమైంది. గెలుపుపై అభ్యర్థులు లెక్కల్లో మునిగి తెలుతున్నారు. కార్యకర్తలు అంకెలతో కుస్తీ పడుతూ విజయాలకు సంబంధించిన ఓట్ల లెక్కలు వేసుకుంటూ ఎవరికి వారు తాము గెలుస్తున్నామని ధీమా వ్యక్తం చేస్తున్నారు. నియోజకవర్గంలోని గ్రామీణ, పట్టణ ప్రజలు ఛాయ్ హోటల్స్ ప్రధాన కూడళ్ల వద్ద ఏ నలుగురు కలిసినా ఏ పార్టీ అభ్యర్థి గెలుస్తాడని జోరుగా చర్చలు సాగుతున్నాయి. కోరుట్ల నియోజకవర్గంలో 15 అభ్యర్థుల్లో ప్రధాన పార్టీకి చెందిన బీజేపీ అభ్యర్థి అరవింద్ ధర్మపురి, కాంగ్రెస్ నుంచి జువ్వాడి నర్సింగరావు, బీఆర్ఎస్ నుంచి కల్వకుంట్ల సంజయ్‌ల భవితవ్యం ఏలా ఉంటుందోనని పలువురు చర్చికుంటున్నారు. పార్టీల విస్తృత ప్రచారానికి ఓటర్ల స్పందన ఎలా ఉందని, ఓటర్లని ఆకర్షించేందుకు ఏయో పద్దతుల ద్వారా ప్రచారం సాగిందని, దానికి ఓటర్ల స్పందన ఏలా ఉందనే అంశాలపై అభ్యర్థులు కార్యకర్తలు మునిగితేలుతున్నారు. ఓటర్ల మనోగతం ఏ మాత్రం అర్థం చేసుకోలేకపోతు న్నామని పలువురు రాజకీయ నాయకులు పేర్కొంటున్నారు. గెలుపుపై అన్ని పార్టీల అభ్యర్థులు గుంబనంగా ఉన్నా... లోపల మదనపడుతున్నట్లు తెలుస్తుంది. జిల్లాలోని అభ్యర్థుల భవితవ్యం ఆదివారం జరిగే కౌంటింగ్‌లో తెలనుంది.

ఓట్ల లెక్కింపుకు ఏర్పాట్లు పూర్తి

జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా

నవతెలంగాణ-జగిత్యాల టౌన్

జగిత్యాల, కోరుట్ల, ధర్మపురి నియోజకవర్గాల శాసనసభ ఓట్ల లెక్కింపు ఆదివారం జరగనుండగా వీఆర్కే ఇంజినీరింగ్ కళాశాలలో ఏర్పాట్లు పూర్తయ్యాయని జిల్లా ఎన్నికల అధికారిణి షేక్ యాస్మిన్ బాషా ఒక ప్రకటనలో తెలిపారు. వీఆర్కే ఇంజనీరింగ్ కళాశాలలో పూర్తిస్థాయిలో బందోబస్తు చర్యలు చేపట్టడం జరిగిందన్నారు. ఆదివారం ఉదయం 8 గంటలకు పోస్టల్ బ్యాలెట్, అత్యవసర సర్వీసుల వారి ఓట్లను లెక్కిస్తారని తెలిపారు. ప్రతి నియోజకవర్గానికి వేరువేరుగా లెక్కింపు కేంద్రాలు ఏర్పాటు చేశారు. ఒక్కో కేంద్రంలో 14 టేబుళ్లు ఏర్పాటు చేశామని తెలిపారు. జగిత్యాల నియోజకవర్గ ఓట్ల లెక్కింపు 19 రౌండ్లలో, కోరుట్ల 19 రౌండ్లలో, ధర్మపురి నియోజకవర్గ ఓట్ల లెక్కింపు 20 రౌండ్లలో పూర్తవుతుందని తెలిపారు.

ఎమ్మెల్యే పరామర్శ

నవతెలంగాణ-జగిత్యాల టౌన్

జగిత్యాల రూరల్ మండలం నర్సింగాపూర్ గ్రామానికి చెందిన పానుగంటి గంగాధర్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి హాస్పి టల్‌లో ఉండగా వారి కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ వివరాలు అడిగి తెలుసుకున్నారు. అలాగే గత నాలుగు రోజుల క్రితం నర్రా దేవయ్య అనారోగ్యంతో చనిపోగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించినారు. అలాగే జగిత్యాల పట్టణంలోని 41వ వార్డుకు చెందిన అరవ పెల్లి నాగయ్య అనారోగ్యంతో మృతి చెందగా వారి కుటుంభానికి పగాఢ సానుభూతి తెలిపారు.


కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న ఎమ్మెల్యే

రాష్ట్రస్థాయి క్రీడలకు పుడూరు విద్యార్థి

నవతెలంగాణ-కొడిమ్యాల

మండలంలోని పూడూరు ప్రభుత్వ పాంశాలలో పదోతరగతి చదువుతున్న ఇరుమల్ల అరవింద్ క్రికెట్ గత నెలలో పెద్దపల్లి జిల్లాలో జరిగిన ఎస్‌జీఎఫ్ అండర్-17 బౌలింగ్ అత్యుత్తమ ప్రతిభ కనబరిచి విభాగంలో రాష్ట్రస్థాయి జట్టుకు ఎంపికయ్యారు. ఈనెల 5వ తేదీన జోగులాంబ గద్వాల జిల్లాలో జరిగే రాష్ట్రస్థాయి క్రీడలలో పాల్గొనడం జరుగుతుందని పీడీ లక్ష్మీరాం నాయక్ తెలిపారు. వీరిని పాఠశాల ప్రధానోపాధ్యాయులు టి. శ్రీనివాసరాజు గ్రామ సర్పంచ్ పెద్ది కవిత రవి, ఎంపీటీసీ అజయ్, పాఠశాల ఎస్ఎంసీ చైర్మన్ ఉపాధ్యాయులు అభినందించారు.

మధ్యం అమ్మితే కఠిన చర్యలు

ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ రాధ

నవతెలంగాణ-కోరుట్ల



శాసనసభ ఎన్నికల ఓట్ల లెక్కింపు సందర్భంగా ఆదివారం మద్యం దుకాణాలు బంద్ చేయాలని శనివారం ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ రాధ తెలిపారు. మెట్‌పల్లి ఎక్సైజ్ పరిధిలో గల 5 మండలానైన కోరుట్ల, మెట్‌పల్లి, కథలాపూర్, ఇబ్రహీంపట్నం, మల్లాపూర్‌లో ఉన్న 25 మద్యం దుకాణాలు, 6 బార్లు మూసివేయాలని అదేశించారు. ఎవరైన అక్రమంగా మద్యం విక్రయించినా రవాణా చేసినా వారిపై కేసు నమోదు చేసి చట్టరీత్యా కఠినమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

కౌంటింగ్ నిర్వహణ ప్రశాంతంగా నిర్వహించాలి

- కలెక్టర్ జిల్లా ఎన్నికల అధికారి ముజమ్మిల్ ఖాన్
- నిబంధనల ప్రకారం కౌంటింగ్ నిర్వహణకు అధికారులు సన్నద్ధం కావాలి

నవతెలంగాణ-రామగిరి/మంథని

అసెంబ్లీ ఎన్నికల కౌంటింగ్ ప్రక్రియ ప్రశాంతంగా నిర్వహించే విధంగా సన్నద్ధం కావాలని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ముజమ్మిల్ ఖాన్ అన్నారు. శనివారం రామగిరి మండల కేంద్రంలోని జేఎన్టీయూ ఇంజనీరింగ్ కళాశాలలో రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల కౌంటింగ్ నిర్వహణపై సంబంధిత కౌంటింగ్ అధికారులకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ముజమ్మిల్ ఖాన్ కౌంటింగ్ పరిశీలకులు రామగుండం రాజేష్ సింగ్ రానా, మంథని సి.పి పటేల్, పెద్దపల్లి సీ.ఎన్ శ్రీధరలతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ ఉదయం 8 గంటలకు జేఎన్టీయూ కళాశాల బ్లాక్ 2 నందు జిల్లాలోని పెద్దపల్లి, మంథని, రామగుండం అసెంబ్లీ నియోజకవర్గాలకు సంబంధించిన కౌంటింగ్ ప్రక్రియ ప్రారంభమవుతుందని, ముందస్తుగా పోస్టల్ బ్యాలెట్ లెక్కింపు ఉంటుందని అన్నారు. అలాగే ప్రతి అసెంబ్లీ నియోజకవర్గం కౌంటింగ్ హాల్లో 14 కౌంటింగ్ టేబుల్, ఒక పోస్టల్ బ్యాలెట్ లెక్కింపు టేబుల్ ఏర్పాటు చేయడం జరుగుతుందని, ప్రతి టేబుల్ వద్ద కౌంటింగ్ సూపర్వైజర్ కౌంటింగ్ అసిస్టెంట్ ,మైక్రో అబ్జర్వర్ ఒక బృందంగా విధులు నిర్వహిస్తారని, ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి 3 రిజర్వ్ బృందాలు, 3 పోస్టల్ బ్యాలెట్ లెక్కింపు బృందాలు అందుబాటులో ఉంటాయని అన్నారు. లెక్కింపు ప్రక్రియ పకడ్బందీగా నమోదయ్యేలా చూసుకోవాలని, గందరగోళానికి గురి కావద్దని అన్నారు.కౌంటింగ్ కేంద్రానికి ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా గుర్తింపు కార్డు తీసుకుని రావాలని, కౌంటింగ్ కేంద్రం లోపల ఎవరికి సెల్‌ఫోన్ అనుమతి లేదని, కౌంటింగ్ ఏజెంట్లతో ఎటువంటి సంభాషణలు పెట్టుకోవద్దని, ప్రశాంతంగా వ్యవహరించాలని ఎట్టి పరిస్థితుల్లో ఆగ్రహానికి గురి కావద్దని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్, రామగుండం రిటర్నింగ్ అధికారి జె అరుణశ్రీ, అదనపు కలెక్టర్ రెవెన్యూ శ్యామ్ ప్రసాద్ లాల్ , పెద్దపల్లి రిటర్నింగ్ అధికారి సి.హెచ్.మధుమోహన్, మంథని రిటర్నింగ్ అధికారి హనుమా నాయక్, అధికారులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ ముజామిల్ ఖాన్

ఆలయ నిర్మాణానికి విరాళం


విరాళం అందిస్తున్న కాంగ్రెస్ మండల అధ్యక్షుడు దొడ్డ బాలాజీ

నవతెలంగాణ-ముత్తారం:

ముత్తారం మండలం ఖమ్మంపల్లి గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న దేవాలయ నిర్మాణానికి గాను కాగ్రెస్ మండల అధ్యక్షుడు దొడ్డ బాలాజీ 10వేల రూపాయలను విరాళంగా శనివారం అందజేశారు. అనంతరం విరాళం అందించిన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు దొడ్డ బాలాజీ ఆలయ కమిటీ నాయకులు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో గ్రామ, యూత్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

6న గోదావరి హారతి

నవతెలంగాణ-గోదావరిఖని:


క్యాతం వెంకట రమణ

కార్తీక మాసంలో నిర్వహించే గోదావరి హారతి కార్యక్రమం ఈ నెల 6 బుధవారం సాయంత్రం 5 గంటలకు గోదావరిఖనిలోని సమ్మక్క సారలమ్మ ఘాట్ల వద్ద నిర్వహించనున్నామని గోదావరి హారతి ఉత్సవ సమితి రాష్ట్ర కోకన్వీనర్ క్యాతం వెంకటరమణ ఒక ప్రకటనలో తెలిపారు. 12 సంవత్సరాలుగా ధార్మిక సంస్కృతిని భావితరాలకు చాటి చెప్పుటకు గాను గోదావరి తీరంలో పూర్వ ప్రాచీన వైభవాన్ని కొనసాగించుటకు ఆధ్యాత్మికతను పెంపొందించుటకుగాను పారిశ్రామిక ప్రాంతంలో నిర్వహిస్తున్న గోదావరి హారతి కార్యక్రమానికి మహిళలంతా అధిక సంఖ్యలో హాజరై గోదావరి మాత ఆశీస్సులు పొందాలని కోరారు.

కౌంటింగ్ నిర్వహణకు పటిష్ట బందోబస్తు

- సీసీ కెమెరాలు ద్వారా ప్రత్యేక పర్యవేక్షణ
- జిల్లా ఎస్పీ సన్‌ప్రీత్ సింగ్

నవతెలంగాణ-జగిత్యాల టౌన్

శాసనసభ ఎన్నికలకు సంబంధించి కౌంటింగ్ నిర్వహణకు భద్రత పరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంత వాతావరణంలో కౌంటింగ్ నిర్వహణకు పోలీస్ అధికారులు, సిబ్బంది కృషి చేయాలని జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ అన్నారు. ఈ సందర్భంగా స్థానిక పద్మనాయక ఫంక్షన్ హాల్లో శాసనసభ ఎన్నికల కౌంటింగ్ నిర్వహణకు సంబంధించి చేయవలసిన విధులపై బ్రీఫింగ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎస్పీ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలింగ్ ప్రక్రియను పటిష్టమైన ప్రణాళిక, క్రమశిక్షణతో పనిచేయడం వల్ల ఎలాంటి రీపోలింగ్ లేకుండా ప్రశాంత వాతావరణంలో ఎన్నికల నిర్వహించామని దీనికి సహకరించిన అధికారులకు సిబ్బందిని ప్రత్యేకంగా అభినందించారు. కౌంటింగ్ ప్రక్రియ ముగిసే వరకు అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉంటూ విధుల పట్ల జాగ్రత్తగా వ్యవహరించాలన్నారు. విధుల్లో ఎటువంటి అలసత్వం ప్రదర్శించవద్దన్నారు. ఓట్ల లెక్కింపు ప్రక్రియ కూడా ప్రశాంతంగా ముగిసేలా నిబద్ధతతో విధులు నిర్వహించాలని సూచించారు. అనంతరం కౌంటింగ్ సెంటర్ వద్ద ఏర్పాటు చేసిన భద్రత ఏర్పాట్లు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీలు ప్రభాకర రావు, భీమ్‌రావ్, జనార్ధన్ రెడ్డి, డీఎస్పీ వెంకటస్వామి, రవీంద్రారెడ్డి, సీఐలు, ఎస్ఐలు పాల్గొన్నారు.

కౌంటింగ్ కేంద్రం వద్ద పటిష్టమైన భద్రత

రామగుండం పోలీస్ కమిషనర్ రెమా రాజేశ్వరి



నవతెలంగాణ-గోదావరిఖని:

రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని పెద్దపల్లి, మంచిర్యాల జిల్లాలో ఎన్నికల కౌంటింగ్ కేంద్రం వద్ద పటిష్టమైన భద్రత ఏర్పాట్లు చేసినట్లు రామగుండం పోలీస్ కమిషనర్ రెమా రాజేశ్వరి ఒక ప్రకటనలో తెలిపారు. ఆదివారం అసెంబ్లీ ఎన్నికల ఓట్ల లెక్కింపు పెద్దపల్లి జిల్లాలో రామగిరి పోలీస్‌స్టేషన్ పరిధిలోని జేఎన్టీయూ కాలేజీ, అలాగే మంచిర్యాల జిల్లాలో హైజా ఇంజనీరింగ్ ముల్కల నిర్వహించడం జరుగుతుందని, ప్రజలందరూ ఎన్నికల కౌంటింగ్ ప్రక్రియకు సహకరించాలని కోరారు. కౌంటింగ్ కేంద్రాల పరిసర ప్రాంతాలలో ఉదయం 6 గంటల నుంచి మరుసటి రోజు సోమవారం ఉదయం 6 గంటల వరకు 144 సెక్షన్ అమల్లో ఉంటుందని తెలిపారు. ప్రజలు ఎవ్వరూ కూడా టపాసులు కాల్చరాదని, టపాసులు కాల్చడం నిషేధించబడిందని తెలిపారు. కౌంటింగ్ ప్రాంతం వద్ద పోలీస్ పికెట్ ఏర్పాటు చేయడం జరిగిందని, రిటర్నింగ్ అధికారి జారీ చేసిన ఫోటో గుర్తింపు కార్డు భద్రతా సిబ్బందికి చూపిస్తేనే కౌంటింగ్ కేంద్రానికి లోనికి ప్రవేశం ఉంటుందని తెలిపారు. ఎవరైన ఈ నియమ నిబంధనలు పాటించకపోతే వారిపై ఎన్నికల ప్రవర్తన నియమావళి ప్రకారం చట్టరీత్యా చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు.

లిక్కర్ షాపులు మూసివేయాలి



నవతెలంగాణ-రామగిరి

నేడు తెలంగాణా అసెంబ్లీ ఎన్నికల ఫలితాల లెక్కింపు ఉన్నందున రామగిరి మండలంలోని జేఎన్టీయూ కళాశాల పన్నూర్ వద్ద లెక్కింపు జరుగుతున్నందున మంథని ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని లిక్కర్ షాపులు, బార్ షాపులు పూర్తిగా మూసి ఉంచాలని ఏరియా ఎక్సైజ్ సీఐ జి గురవయ్య తెలిపారు.

నేడే ఓట్ల లెక్కింపు

నవతెలంగాణ-మంథని

తెలంగాణ శాసనసభ ఎన్నికల్లో భాగంగా మంథని నియోజకవర్గంలో ఎన్నికలు ప్రశాంతంగా పూర్తి కావడంతో అధికారులు కౌంటింగ్‌కు పగడ్బందీ ఏర్పాట్లు చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా 3న మంథని నియోజక వర్గంలోని పోలింగ్ కేంద్రాల ఓట్ల లెక్కింపును మంథని జేఎన్టీయూ కాలేజీలో ఏర్పాటు చేశారు.మొదట బ్యాలెట్ ఓట్ల లెక్కింపుతో పాటు పోలింగ్ కేంద్రాలలో నమోదైన ఓట్లను లెక్కించనున్నారు.

పోలీసు కిష్టయ్య ముదిరాజ్ ఘన నివాళి


కిష్టయ్య చిత్రపటానికి నివాళి అర్పిస్తున్న ముదిరాజ్ సంఘం నాయకులు

నవతెలంగాణ-గోదావరిఖని:

తెలంగాణ మలిదశ ఉద్యమంలో ప్రాణాలు అర్పించిన పోలీసు కిష్టయ్య ముదిరాజ్ 14వ వర్ధంతిని రామగుండం ముదిరాజ్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం గోదావరిఖని ప్రధాన చౌరస్తాలో కిష్టయ్య చిత్రపటానికి పూలమాలవేసి కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహించి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ముదిరాజ్ నాయకులు మాట్లాడుతూ పోలీస్ కిష్టయ్య వర్ధంతిని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని, ముదిరాజ్ కులస్తులను బీసీ-డీ నుంచి బీసీ-ఏకు మార్చాలని డిమాండ్ చేశారు. రాబోయే రోజుల్లో ప్రభుత్వాలు ముదిరాజ్‌లకు సంక్షేమం పథకాలు అందజేయాలని, రాజకీయాలలో సముచిత స్థానం కల్పించాలని కోరారు. కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి దబ్బెట శంకర్ ముదిరాజ్, కోశాధికారి గైక్వాడ్ రజనీకాంత్ ముదిరాజ్, సీనియర్ సలహాదారులు పూర్మ శ్రీనివాస్ ముదిరాజ్, పిడుగు కష్ణ ముదిరాజ్, నాయకులు తూడి రాజయ్య ముదిరాజ్, కేశవేణి బిక్షపతి ముదిరాజ్, జంగపల్లి కష్ణ ముదిరాజ్, గణవేన సంపత్ ముదిరాజ్, దండు రవి ముదిరాజ్, బోయిని కుమార్ ముదిరాజ్, శ్రీలం శ్రీనివాస్ ముదిరాజ్, శ్యామ్ ముదిరాజ్, సబ్బు చంద్రయ్య ముదిరాజ్, పిట్టల రవి ముదిరాజ్, దబ్బెట సాగర్ ముదిరాజ్, కలవేన చంద్రయ్య ముదిరాజ్, ఈరవేన లక్ష్మయ్య ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ షాక్‌తో మేకపోతు మృతి

నవతెలంగాణ-రామగిరి



రామగిరి మండలం రత్నాపూర్ గ్రామంలోని మేడిపల్లి శివారు తేట్టేకుంట ప్రాంతంలో శుక్రవారం విద్యుత్ షాక్‌తో మేక పోతు మృతి చెందింది. ట్రాన్స్‌ఫార్మర్ వద్ద ఉన్న గడ్డిని మేస్తూ విద్యుత్‌షాక్ గురై అక్కడికక్కడే మృతి చెందిందని చంద్రయ్య తెలిపారు. మేకపోతు మృతి చెందం డంతో 20 వేల నష్టం వాటిల్లిందని తెలిపారు.

ఫలితాలపై అభ్యర్థుల్లో టెన్షన్ టెన్షన్

• జిల్లాలోని మూడు నియోజకవర్గాలకు కౌంటింగ్‌కు ఏర్పాట్లు పూర్తి



కౌంటింగ్‌కు టెబుళ్లు, కుర్చీలు ఏర్పాటు చేసిన ఎన్నికల అధికారులు

నవతెలంగాణ-నిర్మల్

ఎన్నికల కోడ్ ప్రారంభం నుంచి గత నెల రోజులుగా అసెంబ్లీ ఎన్నికల హడావిడి వాడివేడిగా కొనసాగింది. అభ్యర్థుల నామినేషన్లు, తిరస్కరణలు, విత్‌డ్రాలు, పార్టీలలో చేరికలు, ప్రచారాలతో పాటు పోలింగ్ ప్రక్రియ సైతం పూర్తిచేసుకుంది. ప్రస్తుతం ఆదివారం ఎన్నికలకు సంబంధించిన ఓట్ల లెక్కింపుతో తుది ఫలితాలు వెలువడనున్నాయి.

ఫలితాలపై అభ్యర్థుల్లో హైటెన్షన్ ...

నిర్మల్ జిల్లాలో మూడు నియోజకవర్గాలు ఉన్నాయి. అందులో నిర్మల్, ముధోల్, ఖానాపూర్, నియోజకవర్గాలు వస్తాయి. కాగా ఆదివారం కౌంటింగ్ ప్రక్రియతో ఫలితాలు వెలబడనున్నాయి. దీంతో మూడు నియోజకవర్గాల్లో ఎన్నికల బరిలో ఉన్న అభ్యర్థులతో పాటు, ప్రధాన పార్టీల అభ్యర్థులలో హైటెన్షన్ నెలకొంది. ఎవరి అంచనాలు వారికి ఉన్నప్పటికీ, ఓటరు నాడి తెలియకపోవడంతో తుది ఫలితాలపై అభ్యర్థులు ఆశలు పెట్టుకున్నారు. మొత్తానికి ఏ అభ్యర్థికి ఎన్ని ఓట్లు ఎంత మెజార్టీ వస్తుందని తేలనుంది.

కౌంటింగ్‌కు అన్ని ఏర్పాట్లు పూర్తి..


నిర్మల్ జిల్లాలో మూడు నియోజకవర్గాలైన నిర్మల్, ముధోల్, ఖానాపూర్ సంబంధించిన కౌంటింగ్ కేంద్రాలని జిల్లా కేంద్రంలోని పాలిటెక్నిక్ కళాశాలలో ఏర్పాటు చేశారు. ఇప్పటికే పూర్తి భద్రతతో పోలింగ్ సంబంధించిన ఈవీఎంలు, వీవీ ప్యాట్లు స్ట్రాంగ్ రూములకు తరలించారు. ఈ మూడు నియోజకవర్గాలకు సంబంధించిన కౌంటింగ్ ప్రక్రియ ఉదయం 8 గంటల నుంచి ప్రారంభం కానున్నాయి. కౌంటింగ్‌లో భాగంగా 22 రౌండ్లు కోసం 14 టేబుల్ ఏర్పాటు చేశారు. అలాగే ఓట్ల లెక్కింపు కోసం అధికార, యంత్రాంగం సన్నద్ధమయ్యారు. మొదటగా పోస్టర్ బ్యాలెట్ సంబంధించిన ఓట్ల లెక్కింపుతో ఈ కౌంటింగ్ ప్రక్రియ ప్రారంభం కానుంది. కాగా 22 రౌండ్ల వరకు ఓట్ల లెక్కింపు జరగనుంది. భద్రత విషయానికొస్తే ఓటింగ్ కేంద్రం వద్ద మూడంచెల భద్రత ఏర్పాట్లను చేశారు. మద్యం దుకాణాలు మూసివేతతో పాటు, ఆదివారం ఉదయం 6 గంటల నుంచి సోమవారం ఉదయం 6 గంటల వరకు 144 సెక్షన్ అమల్లో ఉంటుందని పోలీసు అధికారులు ఇప్పటికే వెల్లడించారు. అనుమతి లేనిది ర్యాలీలు, టపాసులు పేల్చడం, సభలు నిర్వహించడం ఎన్నికలకు విరుద్ధమని వెల్లడించారు. ఎన్నికల కోడ్ ఉల్లంఘిస్తే చట్ట పరమైన చర్యలు తప్పవని అధికారులు హెచ్చరించారు.

ఖానాపూర్‌లో విజయం ఎవరిని వరించేనో..?

• నేడే ఫలితాల వెల్లడి







నవతెలంగాణ-ఇంద్రవెల్లి

ఖానాపూర్ నియోజకవర్గం బాద్‌షా ఎవరని ప్రతి ఒక్కరూ చర్చించుకుంటున్నారు. గత నెల 30న జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి జాన్సన్ నాయక్, కాంగ్రెస్ అభ్యర్థి వెడ్మ బొజ్జు పటేల్, బీజేపీ అభ్యర్థి రాథోడ్ రమేష్ ఎన్నికల బరిలో ఉన్నారు. ముఖ్యంగా ఈ ముగ్గురు అభ్యర్థుల మధ్యనే త్రిముఖ పోటీ నెలకొందని విశ్లేషకులు పేర్కొంటున్నారు. ముగ్గురు సైతం తమదైన శైలిలో తాను గెలుస్తానని ఎవరి ధీమా వ్యక్తం చేస్తున్నారు. మండలాల వారిగా, వివిధ పోలింగ్ స్టేషన్‌ల వారిగా పోలైన ఓట్లు, తమ తమ అభ్యర్థికి ఎన్ని ఓట్లు వచ్చాయని బేరీజు వేసుకుంటున్నారు. ఇక్కడి ఎగ్జిట్ ఫలితాలు సైతం అంచనా వేయలేక పోతున్నాయి. ఎప్పుడు లేనంత ఈ ఎన్నికలో వివిధ సామాజిక వర్గాల వారిగా ఓట్లు పోలైనట్టు తెలుస్తోంది. ఖానాపూర్ నియోజకవర్గంలో పెంబి, ఖానాపూర్, కడెం, దస్తురాబాద్, జన్నారం, ఉట్నూర్, ఇంద్రవెల్లి, సిరికొండ మండలాలు వస్తాయి. ఆయా మండల కేంద్రాల్లో ఓటింగ్ ఒక వైపు ఉండగా వివిధ గ్రామాల్లో మాత్రం సామాజిక వర్గాల వారిగా ఓటింగ్ జరిగినట్లు అంచనా వేస్తున్నారు. ఖానాపూర్ నియోజకవర్గంలో మొత్తం 2,20,526 ఓటర్లు ఉండగా ఇటీవల జరిగిన ఎన్నికల్లో మొత్తం 1,72,412 ఓట్లు పోలయ్యాయి. మొత్తం 78.18శాతం ఓటింగ్ నమోదైంది. ఇంద్రవెల్లి మండలంలో మొత్తం 30,893 ఓటర్లు ఉండగా 24,801 ఓట్లు పోలయ్యాయి. వివిధ పార్టీల నాయకులు మండలాలు, వివిధ గ్రామాల వారిగా తమకు పోలైన ఓట్ల సరళిపై లెక్కలు వేడుకుంటున్నారు. తాను గెలుస్తానంటే తాను అంటు ఎవరి ధీమా వారే వ్యక్తం చేసుకుంటున్నారు. 2018 శాసనసభ ఎన్నికలో అజ్మీరా రేఖా నాయక్ ఇరవైవేలపై చిలుకు మెజారిటీతో గెలుపొందింది. ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన తరువాత నిరంతరంగా రెండు సార్లు గెలిచిన బీఆర్ఎస్ హ్యాట్రిక్ విజయం సాధిస్తుందా..! లేదా ఇతర పార్టీల అభ్యర్థులు విజయ ఢంకా మోగిస్తారా వేచి చూడాల్సి ఉంది.

ఆశాలకు ఎన్నికల విధుల పారితోషికం ఇవ్వాలి



డీఎంహెచ్ఓకు వినతిపత్రం అందజేసిన ఆశాలు

నవతెలంగాణ-నిర్మల్

ఆశాలకు ఎన్నికల విధుల పారితోషకం తప్పనిసరిగా ఇవ్వాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షులు పి.గంగామణి అన్నారు. శనివారం కలెక్టరేట్ ఎదుట పారితోషకం కోసం ఆశ వర్కర్లు ఎదురు చూశారు. డీఎంహెచ్ఓ ధనరాజ్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. ఆశ వర్కర్స్ నిర్మల్ జిల్లా వ్యాప్తంగా డిసెంబర్ 30న ఆశ వర్కర్స్ ఎన్నికల విధులు అందరు ఉద్యోగులతో సమానంగా ఉదయం 7గంటల నుంచి, సాయంత్రం 6గంటల వరకు పని చేశారని అన్నారు. కాని ఆ విధులకు సంబంధించిన పారితోషకం ఇవ్వకుండా పంపారని అన్నారు. రాష్టంలో ఇప్పటికే కొన్ని జిల్లాలలో ప్రతి ఆశాకు రూ.550 ఇచ్చారన్నారు. మరి నిర్మల్ జిల్లాలో ఎందుకు ఇవ్వటం లేదని ప్రశ్నించారు. వెంటనే రూ.550 ఇవ్వాలని అన్నారు. అలాగే కంటి వెలుగు పారితోషకం ఇవ్వాలని కోరారు. ఆశా వర్కర్ల సమస్యలు వెంటనే పరిష్కరించాలన్నారు. లేనిపక్షంలో భవిష్యత్తులో జరిగే పరిణామాలకు ఈ అధికారులే బాధ్యత వహించాలని హెచ్చరించారు. కార్యక్రమంలో ఆశ వర్కర్స్ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షురాలు విజయ, భాగ్య, సభ్యులు సరిత, ఇంద్రమాల, సుశీల, విజయ, లక్ష్మి, కమల, సుగుణ, జ్యోతి, లక్ష్మి పాల్గొన్నారు.

శ్రీదుర్గా గోల్డ్ వర్క్ షాప్‌లో అర్ధరాత్రి చోరీ



నవతెలంగాణ-కడెం

మండల కేంద్రంలోని శ్రీదుర్గా గోల్డ్ వర్క్ షాప్‌లో శుక్రవారం అర్ధరాత్రి సమయంలో గుర్తు తెలియని దొంగలు చొరబడి ఒక తులం బంగారం అరకిలో వెండి పలు విలువైన సామాగ్రి ఎత్తుకెళ్లినట్లు దుకాణ యజమాని సతీష్ తెలిపారు. చోరీకి గురైన వాటి విలువ దాదాపు రూ.95వేలు నుంచి లక్ష రూపాయల వరకు ఉంటుందని బాధిత యజమాని సతీష్ తెలిపారు. వెంటనే దుకాణ యజమాని సతీష్ కడెం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయడంతో పోలీసులు సమీప దుకాణాల సీసీ కెమెరాలలో వీడియో ఫొటోస్ కొరకు తనిఖీలు చేపడుతున్నారు. నిందితులను పట్టుకొని తమకు న్యాయం చేయాలని బాధితుడు కోరారు.

వరి కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలి



నవతెలంగాణ-కడెం

మండలంలో వరి కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించి వారి వద్ద నుంచి ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలని కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు ముక్కెర గంగాధర్ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని ప్రెస్‌క్లబ్‌లో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. వరి కొనుగోలు కేంద్రాల వద్ద రైతుల నుంచి అధిక తూకాన్ని అరికట్టాలని రైతులకు అందుబాటులో గన్నే బ్యాగులను ట్రాన్స్‌పోర్ట్‌కు సంబంధించిన వాహనాలను, రైతులకు సమకూర్చాలని వారు కోరారు. జిల్లాలో వర్షాలు వచ్చే సూచనలు ఉన్నాయి. తడిసిన ధాన్యం కూడా కొనుగోలు చేయాలని వారన్నారు. సుతిల్ తాడు, అమాలి ఖర్చులు ప్రభుత్వమే భరించాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల కార్యదర్శి కృష్ణ పాల్గొన్నారు.

ఊరేగింపులకు అనుమతి తప్పనిసరి : సీఐ నవీన్ కుమార్



నవతెలంగాణ-లక్ష్మణచాంద

నేడు అసెంబ్లీ ఫలితాలు వెల్లడి కానున్నాయి. కౌంటింగ్ సందర్భంగా 144 సెక్షన్ అమల్లో ఉంటుందని సోన్ సర్కిల్ సీఐ నవీన్ కుమార్, లక్ష్మణచాంద ఎస్సై శ్రీకాంత్ ఒక ప్రకటనలో తెలిపారు. సోన్, లక్ష్మణచాంద, మామడ మండలాల్లోని ప్రజలు నలుగురు కన్నా ఎక్కువ గుమిగూడి ఉండటం కానీ, ఊరేగింపులు జరుపడం కానీ, బాణసంచాలు కాల్చడం కానీ, డీజే సిస్టమ్స్ పెట్టడం కానీ, బ్యాండు, డప్పులతో ఊరేగింపులు జరుపడం గాని నిషేదించబడినదని సీఐ తెలిపారు. ఎట్టి పరిస్థితుల్లో ఊరేగింపులు జరుపవద్దని, కౌంటింగ్ అయిపోయిన తర్వాత ఊరేగింపుల అనుమతులు వచ్చిన తర్వాత మాత్రమే ఊరేగింపులు జరుపుకోవాలని సూచించారు. ప్రజలు అందరు పూర్తిగా సహకరించాలని కోరారు.

సమస్యలపై పీఆర్‌టీయూ ఎనలేని పోరాటం

నవతెలంగాణ-జన్నారం

ఉపాధ్యాయుల సమస్యలపై పోరాటం చేస్తూ ఉపాధ్యాయుల సంక్షేమం కోసం పీఆర్‌టీయూ పనిచేస్తుందని ఆ సంఘం మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు తిరుమలరెడ్డి ఇన్నారెడ్డి, జన్నారం మండల అధ్యక్షుడు కట్ట రాజమౌళి అన్నారు శనివారం మండలంలోని కలమడుగు జడ్పీఎస్ఎస్ ప్రభుత్వ పాఠశాలలో పత్రికా విలేకరులతో మాట్లాడుతూ తెలంగాణలో గెజిటెడ్ హెడ్మాస్టర్ల ప్రమోషన్స్‌ను, మల్టీ జోన్ ఒకటిలో ఇప్పించిన ఘనత పీఆర్టీయూ సంఘం అన్నారు. ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలో మన ఊరి మనబడి కార్యక్రమం ద్వారా, విద్యార్థులను, సంఖ్య గణనీయంగా పెరిగింది అన్నారు. ఇటీవల బదిలీలైన ఉపాధ్యాయులకు రిలీవ్ ఆర్డర్లను ఇప్పించుటకు సంఘం ఎంతో కృషి చేస్తుందన్నారు. 317 జీవోలో నష్టపోయిన ఉపాధ్యాయులకు, న్యాయం జరిగే విధంగా కృషి చేస్తుందన్నారు. ఉపాధ్యాయుల పెండింగ్ ఉన్న మెడికల్ బిల్లులను ఇప్పించడానికి ఈ సంఘం పోరాటం చేస్తుందన్నారు., సీపీఎస్‌ను రద్దు చేయడానికి ఈ సంఘం పోరాటాన్ని కొనసాగిస్తుందన్నారు. ఇటీవల గజిటెడ్ ప్రధానోపాధ్యాయులుగా పదోన్నతి పొందిన, కట్ట రాజమౌళి గొల్ల రామన్న, అజయ్ శ్రీనివాస్‌లను పీఆర్టీయూ ఆధ్వర్యంలో శాల్వా పూలమాలతో సన్మానించారు. కార్యక్రమంలో సంఘ నాయకులు ఉపాధ్యాయులు నగరు సత్యం, గొల్ల రామన్న, శ్రీనివాస్, అజయ్ కుమార్, రాజారావు మురళి, రమేష్, విజయ్ పాల్గొన్నారు.

లక్షెట్టిపేట కోర్టులో శతాబ్ది ఉత్సవాలు

నవతెలంగాణ-లక్షెట్టిపేట

లక్షెట్టిపేట కోర్టులో శతాబ్ది ఉత్సవాల సందర్భంగా శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. శనివారం కోర్ట్ ఏర్పడి వంద సంవత్సరా పూర్తి చేసుకున్న సందర్భంలో జడ్జి అసదుల్లా షరీఫ్ న్యాయవాదులకు శిక్షణా తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్జీ మాట్లాడుతూ చట్టాలపై అవగాహన కల్పించారు. అందరూ బాధ్యతగా బాగస్వాములు కావాలని, వృత్తిని క్రమశిక్షణతో విజయవంతం చేయాలని తెలిపారు. సీనియర్ న్యాయవాదులు రాజేశ్వర్‌రావు చట్టాలను వివరించి శిక్షణ అందించారు. ఈ కార్యక్రమంలో యువ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

దారి పొడవు ధాన్యం రాసులు

నవతెలంగాణ-జైపూర్

నిన్న మొన్నటి వరకు పంట సాగులో నిమగ్నమైన రైతు ఇప్పుడు పండించిన పంటను అమ్ముకోవడం కోసం ఆరాటపడుతున్నాడు. వారం పది రోజుల నుంచి వరి కోతులు కొనసాగుతుండగా ధాన్యం అమ్ముకోవడం కోసం పండించిన ధాన్యం ఆరబోసుకుంటున్నారు. ఎక్కడ చూసినా వరి ధాన్యం రాసులు పోసి కన్పిస్తుండగా ఇప్పటికే కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి ధాన్యం కొనుగోళ్లు ప్రారంభించారు. ప్రభుత్వ పరంగా ఏ గ్రేడ్ వరి ధాన్యం క్వింటాలు రూ. 2,203 కామన్ గ్రేడ్ క్వింటాలు రూ.2,183 చొప్పున కొనుగోలు చేస్తున్నారు. సివిల్ సప్లై ఆధ్వర్యంలో డీఆర్‌డీఏ ద్వార స్వయం సహాయక సంఘాలు, డీసీఎంఎస్, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల ఆధ్వర్యంలో జిల్లా పరిధిలో 265 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నారు. ఈ ఖరీఫ్ సీజన్‌లో పండించిన వరి ధాన్యం జిల్లా వ్యాప్తంగా 2 లక్షల 15 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయాలన్న లక్ష్యంతో పంటల సాగు దిగుబడి దృష్టితో ఎక్కడికక్కడ కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నట్లు అధికారులు పేర్కొంటున్నారు. రైతుల సౌకర్యార్థం కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఇబ్బంది ఏర్పడకుండా నిర్వాహకులకు తగు సూచనలు చేయడంతో పాటు ఎప్పటికప్పుడు నిల్వ లేకుండా కొనుగోళ్లు చేసిన ధాన్యం మిల్లులకు పంపించే ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు.

ఘనంగా మధునం పోచమ్మ జాతర

నవతెలంగాణ-కోటపల్లి

మండలంలోని జనగామ గ్రామంలో మధునం పోచమ్మ బోనాల జాతర శనివారం సర్పంచ్ గట్టు లక్ష్మణ్‌గౌడ్ నేతృత్వంలో ఘనంగా నిర్వహించారు. ఈ జాతరకు గ్రామంలోని భక్తులే కాకుండా రాష్ట్రం నలుమూలల నుంచి భక్తులు వచ్చి అమ్మవారిని దర్శించుకున్నారు. పొరుగు రాష్ట్రాలైన ఛత్తీస్గఢ్, మహారాష్ట్ర, నుండి ప్రజలు వేలాదిగా తరలివచ్చారు. గ్రామాల నుంచి ఆడపడుచులు బోనమెత్తుకొని అమ్మవారికి పూజలు చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ గట్టు లక్ష్మణ్ గౌడ్ మాట్లాడుతూ తరతరాల నుంచి ఆచారంగా వస్తున్న బోనాల పండుగను నిర్వహించడం చాలా సంతోషంగా ఉందని కోరిన కోరికలు తీర్చే అమ్మవారిగా ఈ జనగామ మధురం పోచమ్మకు ప్రత్యేక స్థానం ఉందని అందుకే పొరుగు రాష్ట్రాల నుంచి కూడా జనం తరలివస్తారని అన్నారు.

మండలంలో 5వరకు 144 సెక్షన్ అమలు

నవతెలంగాణ-జన్నారం

జన్నారం పోలీస్‌స్టేషన్ పరిధిలో ఈనెల 5వ తేది వరకు 144 సెక్షన్ అమల్లో ఉంటుందని ఎస్సై పి.సతీష్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వివిధ పార్టీల కార్యకర్తలకు, ప్రజా ప్రతినిధులు విజయోత్సవ ర్యాలీలు, బీజేలకు ఎలాంటి అనుమతి లేదని తెలిపారు. ఆదివారం ఉదయం నుండి ఎన్నికల లెక్కింపు కార్యక్రమం పూర్తయిన తరువాత ర్యాలీలు నిర్వహిస్తే ఎన్నికల నిబంధనల మేరకు చర్యలు తీసుకుంటామని తెలిపారు.

ఓట్ల లెక్కింపుకు సర్వం సిద్ధం



- ముల్కళ్ల ఐజా కాలేజీలో లెక్కింపు
- ఉదయం 8 గంటలకు ప్రారంభం
- మొదట పోస్టల్ బ్యాలెట్ కౌంటింగ్
- మధ్యాహ్నం వరకు ఫలితాలు విడుదల
- ఏర్పాట్లు పూర్తి చేసిన అధికారులు

నవతెలంగాణ-హాజీపూర్

అసెంబ్లీ ఎన్నికల ఓట్ల లెక్కింపు ప్రక్రియను ఆదివారం పూర్తి చేసేందుకు జిల్లా ఎన్నికల అధికారులు సర్వం సిద్ధం చేశారు. జిల్లాలోని చెన్నూర్, బెల్లంపల్లి, మంచిర్యాల నియోజకవర్గాల ఓట్ల లెక్కింపు హాజీపూర్ మండలంలోని ఐజా ఇంజినీరింగ్ కాలేజీలో ఏర్పాట్లు చేశారు. రాత్రి వరకు బ్యాలెట్ బాక్స్‌లు కౌంటింగ్ కేంద్రానికి చేరాయి. స్ట్రాంగ్ రూముల వద్ద ముడెంచల భద్రత ఏర్పాటు చేశారు. జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ బాదావత్ సంతోష్, ఎన్నికల పరిశీలకులు బిశ్వజిత్ దత్తా, సజ్జన్.అర్‌లు కౌంటింగ్ కేంద్రం ఏర్పాట్లలో నిమగ్నం అయ్యారు. డీసీపీ రాంనాథ్ కేకైన్ ఆధ్వర్యంలో కేంద్ర బలగాల సహాయంతో గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు.

రౌండ్ల వారీగా లెక్కింపు

జిల్లాలోని మూడు నియోజకవర్గా లైన మంచిర్యాల, బెల్లంపల్లి, చెన్నూర్ అసెంబ్లీ నియోజకవర్గాల ఓట్ల లెక్కింపుకు రౌండ్ల వారీగా ఏర్పాట్లు చేశారు. మంచిర్యాల నియోజకవర్గానికి 21 రౌండ్లు,14 టేబుల్స్, చెన్నూర్ 17 రౌండ్లు 14 టేబుల్స్, బెల్లంపల్లి 17 రౌండ్లు 14 టేబుల్స్‌లలో లెక్కించనున్నారు. ఉదయం 8 గంటలకు ప్రారంభం కానున్న ఓట్ల లెక్కింపు ప్రక్రియ మొదట పోస్టల్ బ్యాలెట్‌లతో మొదలవుతుంది. పోస్టల్ బ్యాలెట్ లెక్కింపు కోసం బెల్లంపల్లి-2, చెన్నూర్-2, మంచిర్యాల-4 టేబుల్‌లు ఏర్పాటు చేశారు. లెక్కింపు కోసం కేటాయించిన సిబ్బందికి కలెక్టర్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. లెక్కింపు సజావుగా సాగేందుకు అందరూ సహకరించాలని కలెక్టర్ కోరారు.

300 మంది సిబ్బంది..

లెక్కింపు ప్రక్రియలో బాగంగా మూడు నియోజక వర్గాలకు గాను 300లకు పైగా సిబ్బందిని కేటాయించారు. వీరు కాక 500 మందికిపైగా పోలీస్ బలగాలతో భద్రత ఏర్పాట్లు పూర్తి చేశారు. మీడియా పాయింట్‌లో టీవీలు ఏర్పాటు చేశారు. సిబ్బంది కోసం బోజన వసతులు ఏర్పాట్లు చేశారు.

అభ్యర్థుల్లో ఉత్కంఠ

జిల్లాలోని మూడు నియోజక వర్గాలైనా మంచిర్యాల, చెన్నూర్, బెల్లంపల్లిలో ప్రధానంగా కాంగ్రెస్, బీఅర్ఎస్, బీజేపీ మధ్యలోనే పోటీ నెలకొంది. మంచిర్యాల నియోజకవర్గంలో బీజేపీ ప్రభావం ఎక్కువ ఉండడంతో వుత్కంట నెలకొంది. ఇక చెన్నూర్, బెల్లం పల్లిలో కాంగ్రెస్ బీఅర్ఎస్ మధ్యే పోటీ ఉందనే అబి ప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. మంచిర్యాలలో ఎక్కు వ ఓట్లు ఉండడంతో తుది ఫలితం కోసం సాయంత్రం వరకు వేచి చూడాల్సిందే. ఇక చెన్నూర్, బెల్లంపల్లి ఫలితాలు మధ్యాహ్నం వరకు పూర్తికానున్నట్లు తెలుస్తోంది.

నేడే వెలువడనున్న అభ్యర్థుల భవితవ్యం

- గెలుపోటములపై ఎవరి ధీమా వారిదే..
- ఫలితాల కోసం ఎదురు చూపులు





నవతెలంగాణ-జైపూర్

ఈవీఎంలలో నిక్షిప్తమైన అభ్యర్థుల భవితవ్యం ఆదివారం మధ్యాహ్నం వెలువడనుంది. నువ్వా..నేనా అన్నట్లు పోటీపడిన కాంగ్రెస్ బీఆర్ఎస్ అభ్యర్థులు ఓటర్ల తీర్పు కోసం ఎదురు చూస్తున్నారు. చెదురుమొదురు సంఘటనలు మినహా 79.9 పోలింగ్ శాతం నమోదు చేసుకున్న చెన్నూర్ నియోజకవర్గం పరిధిలో పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. అవకాశం ఇవ్వాలని కోరుతూ ప్రచారం చేసిన కాంగ్రెస్ అభ్యర్థి వివేక్ వెంకటస్వామి, అభివృద్ధిని చూసి ఆశీర్వదించాలని కోరిన బీఆర్ఎస్ అభ్యర్థి బాల్క సుమన్ గెలుపోటములపై ఎవరి ధీమా వారే వ్యక్తం చేస్తున్నారు. ఒక వైపు పోలింగ్ కొనసాగుతుండగానే మరో వైపు ఎగ్జిట్ పోల్స్ బయటకు రావడం తెల్సిందే. ఈ క్రమంలో రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తుందని సర్వే సంస్థలు వెల్లడించిన తీరుతో రాష్ట్ర ప్రజల ఆశీర్వాదం కాంగ్రెస్ పార్టీకే దక్కిందని రాజకీయ విశ్లేషకులు పేర్కొంటున్నారు. అదేవిదంగా బెల్లంపల్లి, చెన్నూర్, మంచిర్యాల అసెంబ్లీ నియోజకవర్గాల్లో కాంగ్రేస్ పార్టీ గెలుస్తున్నారని సర్వే సంస్థలు వెల్లడించడంతో కాంగ్రేస్ నాయకులు కార్యకర్తలు ఆనందోత్సవాల్లో మునిగి తెలుతున్నారు. ఇదిలావుండగా పోలింగ్‌కు మూడు రోజుల బీఆర్ఎస్ అభ్యర్థి బాల్క సుమన్ ఒక టీవీ చానల్‌కు ఇచ్చిన ఇంటర్వూలో చెన్నూర్ నియోజకవర్గం ప్రజలు బీఆర్ఎస్‌ను ఆదరిస్తున్నారని మళ్లీ ఎమ్మెల్యేగా తానే గెలువబోతున్నానని ధీమా వ్యక్తం చేశారు. అదేవిధంగా రాష్ట్రంలో మూడవ సారి బీఆర్ఎస్ అధికారంలోకి రాబోతుందని కేసీఆర్ మూడవ సారి మళ్లీ సీఎం సీటులో కూర్చోబోతున్నారని ధీమా వ్యక్తం చేస్తున్నారు. దీనికి తోడు నియోజకవర్గం పరిధిలో గల 227 పోలింగ్ కేంద్రాల పరిధిలో బీఆర్ఎస్ కారు గుర్తుకే అధికంగా ఓట్లు పోలైనట్లు బీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు ధీమా ఉన్నారు. గతంలో ఎగ్జిట్ పోల్స్ ఫలితాలు తారుమారు చేస్తూ వెల్లడైన ఫలితాలను ఉదాహరణగా తీసుకోవచ్చిని బీఆర్ఎస్ భావిస్తుండటం గమనార్హం.

చెన్నూర్ ఓటర్లు ఎటు వైపు

చెన్నూర్ నియోజకవర్గ ప్రజలు ఏర్పాటు వైపు మొగ్గు చూపారు. ఏ పార్టీకి పట్టం కట్టబోతున్నారో అన్న ఉత్కంఠ సర్వత్రా కన్పిస్తోంది. పోలంగ్ పూర్తయింది మొదలు ఎక్కడ నలుగురు కలిసినా అభ్యర్థుల గెలుపోటముల విషయంలో చర్చించుకోవడం కన్పిస్తోంది. గతంలో ఎన్నడు లేనివిధంగా ఈ సారి జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఓటర్లు నిశాబ్దాన్ని పాటించారు. ఓటరు నాడి అంతు చిక్కకుండా ఉండటంతో గెలుపు ఎవరిని వరిస్తోందో తేల్చి చెప్పలేని పరిస్థితులు నెలకొన్నాయి. ఈవీఎం బాక్కులు ఓపన్ చేస్తే తప్పా గెలుపును పసికట్టలేని పరిస్థితి నెలకొంది.

పురుషులతో సమంగా ఓటింగ్‌లో పాల్గొన్న మహిళలు

చెన్నూర్ నియోజకవర్గం పరిధిలో లక్ష 88 వేల 201 ఓటర్లు ఉండగా పురుషులు 94,074 స్త్రీలు 94,201 పురుషుల కంటే స్త్రీ ఓటర్లు 137 అధికంగా ఉన్నారు. ఈ ఎన్నికల్లో పుషులతో సరిసమంగా స్త్రీ ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఇందులో వితంతు, వికలాంగులు, స్వయం సహాయక సంఘాల సభ్యులు, వీద్దులు, గృహిణులు, యువతులు ఉన్నారు. వీరంతా ఏదో ఒకరంగా ప్రభుత్వ పరమైన సంక్షేమ పథకాలు ఫలాలు పొందివుంటారు. ఈ క్రమంలో స్త్రీ ఓటర్లు అధికార బీఆర్ఎస్ పార్టీ వైపు మొగ్గు చూపుతారన్న ధీమా సదరు పార్టీ నాయకులు కార్యకర్తల్లో కన్పిస్తోంది. ఏది ఏమైనా ఓటరు తీర్పును గౌరవించాల్సిన అభ్యర్థుల భవితవ్యం మరి కొద్ది గంటల్లో బయటపడనున్న తీర్పు కోసం వేచి చూడాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

ఉత్కంఠకు తెరపడేది నేడే..

హుజూరాబాద్‌లో ఎవరికివారు గెలుపుపై దీమా

నాయకులు, కార్యకర్తల్లో టెన్షన్.. టెన్షన్



నవతెలంగాణ - జమ్మికుంట

హుజురాబాద్ నియోజకవర్గంలో వీణవంక, జమ్మికుంట, హుజురాబాద్, ఇల్లందకుంట, కమలాపూర్ ఐదు మండలాల్లో పురుష ఓటర్లు 1,19,676, మహిళా ఓటర్లు 1,24,833 మొత్తం 2,44,514మంది ఉన్నారు. 305బూత్‌ల్లో పోలైన మొత్తం ఓట్లు 207609, పోస్టల్ బ్యాలెట్‌లో 1981 ఓట్లు వేశారు. మొత్తం 83.19 శాతం పోలింగ్ నమోదు అయింది. నేడు కరీంనగర్ ఎస్ఆర్ఆర్ కళాశాలలో ఉదయం 7 గంటల నుండి ఓట్ల లెక్కింపు ప్రారంభం కానుంది. హుజూరాబాద్‌లో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కౌశిక్‌రెడ్డి, బీజేపీ అభ్యర్థి ఈటల రాజేందర్, కాంగ్రెస్ అభ్యర్థి ప్రణవ్ బాబు, బీఎస్పీ అభ్యర్థి పల్లె ప్రశాంత్ గౌడ్ పోటీ చేశారు. ప్రధానంగా బీఆర్ఎస్, కాంగ్రెస్, బీజేపీ మధ్య హోరాహోరీ పోటీ నెలకొంది. ఎవరికివారు తామే గెలుస్తున్నామని కార్యకర్తలతో మాట్లాడుతూ దీమా వ్యక్తం చేస్తున్నారు. ఏ ఏ గ్రామాల్లో తమకు అనుకూలంగా పడ్డాయి.. ఏ ఏ గ్రామాల్లో తమకు తక్కువ ఓట్లు వచ్చాయి అనే విషయాన్ని ముగ్గురు అభ్యర్థులు తమ పార్టీ నాయకులతో ఇప్పటికే సమీక్ష నిర్వహించారు. ఒక్కొక్కరు ఒక్కొక్క కోణంతో ఆలోచన చేస్తూ, తప్పకుండా గెలుస్తానని దీమాతో ఉన్నారు. ఆదివారం ఫలితాలు వెలువడనున్న నేపథ్యంలో ఈ ముగ్గురు అభ్యర్థు లో ఉత్కంఠ నెలకొంది. మరికొద్ది గంటల్లో ఈ గెలుపు పై ఉత్కంఠకు తెర పడనుంది.

గ్రామాల్లో టెన్షన్ టెన్షన్

ఐదు మండలాల్లోని గ్రామాల్లో ఎన్నికల ఫలితాల కోసం ఆయా గ్రామాల్లోని ప్రజలు టెన్షన్ టెన్షన్ తో ఉన్నారు.ఆయా పార్టీల నాయకులు, కార్యకర్తలు తమ పార్టీ అభ్యర్థి గెలుస్తాడని, లేదు మా పార్టీ అభ్యర్థి గెలుస్తాడని బెట్టింగులు కడుతున్నారని సమాచారం.

గెలుపు ఎవరిని వరించేను

ఆరు గ్యారెంటీలతోపాటు, కాంగ్రెస్ పార్టీ గాలి, ప్రభుత్వ వ్యతిరేక ఓటుతో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ప్రణవ్ బాబును గట్టెక్కించేనా అని చర్చ జరుగుతుంది. అలాగే 20 సంవత్సరాల నుండి నియోజకవర్గానికి ఏడుసార్లు ఎమ్మెల్యేగా, రెండుసార్లు మంత్రిగా పనిచేసిన ఈటల రాజేందర్ పువ్వు వికసించేనా అని ప్రజలు చర్చించుకుంటున్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల తోపాటు కౌశిక్‌రెడ్డి భార్య శాలినిరెడ్డి కొంగు చాపి అడుగుతున్న ఓట్లు వెయ్యండని, మమ్మల్ని గెలిపిస్తే ఈనెల 4న జైత్రయాత్రకు నేను వస్తా. ఓడిపోతే నా శవయాత్రకు మీరు రండి అన్న కౌశిక్‌రెడ్డి మాట కు ఓట్లు వేసి నియోజకవర్గ ప్రజలు గెలిపించేనా అని గ్రామాల్లో ఏ పదిమంది కలిసిన ఇదే చర్చ కొనసాగుతోంది.

బయటపడని ఓటరు నాడి

ఈసారి హుజురాబాద్ లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఓటర్ నాడి ఎగ్జిట్ పోల్‌కు కూడా అంతు చిక్కడం లేదు. క్రాస్ ఓటింగ్, సైలెంట్ ఓట్లు ఏ పార్టీకి పడ్డాయో అంచనాకు అంతు చిక్కడం లేదు. ఓటర్ కూడా ఎక్కడ కూడా బయటపడడం లేదు.

ఎన్నికల ప్రక్రియలో చివరిది.. ఓట్ల లెక్కింపు

- ఉదయం 5 గంటలకే లెక్కింపు కేంద్రాలకు అధికారులు
- నియోజకవర్గానికి 14 టేబుళ్లు, పోస్టల్ ఓట్లకు అందనంగా ఒకటి



నవతెలంగాణ - సిరిసిల్ల

ఎన్నికల పర్వంలో చివరిది అత్యంత కీలకమైన ప్రక్రియ ఓట్ల లెక్కింపునకు రంగం సిద్ధమైంది. అవసరమైన అధికారులు, సిబ్బంది విధుల కేటాయింపు పూర్తయింది. ఆదివారం వేకువ జామున 5 గంటలకే ఉద్యోగులు సిబ్బంది లెక్కింపు కేంద్రాలకు చేరుకోవాలని ఎన్నికల విభాగం ఆదేశించింది. ఓట్ల లెక్కింపుపై గంటపాటు ఉద్యోగులకు దిశా నిర్దేశం చేసి అనంతరం అభ్యర్థుల సమక్షంలో ఉదయం 8గంటలకు ప్రక్రియను ప్రారంభిస్తామని అధికారులు స్పష్టం చేశారు. ఒక్కో నియోజకవర్గానికి 14 టేబుల్ ఏర్పాటు చేసి ఈవీఎంలో నమోదైన ఓట్లను లెక్కిస్తామంటున్నారు. తపాలా ఓట్ల లెక్కింపునకు అదనంగా సిరిసిల్ల నియోజకవర్గంలో ఒక టేబుల్ను ఏర్పాటు చేస్తున్నారు.

టేబుల్ కు ఎవరెవరు ఉంటారంటే....

ఒక టేబుల్‌కు ఓ సూపర్వైజర్, ఇద్దరు సహాయకులు, ఓ మైక్రో అబ్జర్వర్ ఉంటారు. అభ్యర్థులు తమ ఏజెంటున్‌ను కూడా ఉంచవచ్చు. వీరు ఇచ్చే లెక్కలను సంబంధిత నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి కేంద్ర ఎన్నికల సంఘం నియమించిన పరిశీలకులు సరిచూస్తారు. సవ్యమేనని నిర్ధారించుకున్నాక ఆ రౌండ్ ఫలితాన్ని ప్రకటిస్తారు. ఈ సారి ఓట్ల లెక్కింపునకు ప్రత్యేక సాఫ్ట్వేర్ అందుబాటులోకి వచ్చిందని వేగంగా ఫలితాల వెల్లడి జరగనుందని అధికారులు తెలిపారు.

15రౌండ్లలోనే పూర్తి..

పోస్టల్ ఓట్లు, సర్వీస్ ఓట్లను ముందుగా లెక్కిస్తారు. ఈ ప్రక్రియ ఎనిమిది గంటలకు మొదలైతే 20 నుంచి 30 నిమిషాల్లో ఫలితం వెల్లడవుతుందని అధికారుల అంచనా. సిరిసిల్ల నియోజకవర్గంలో 287కేంద్రాల్లో పోలింగ్ జరగగా ఆయా ఈవీఎంలోని ఓట్ల లెక్కింపు 15 రౌండ్లలో పూర్తి అవుతుంది.

14 టేబుల్లపై ఈవీఎంలు..

ఈవీఎంలలో నమోదైన ఓట్ల లెక్కింపునకు సిరిసిల్ల నియోజకవర్గానికి 14 టేబుల్ ఏర్పాటు కానున్నాయి. సహాయకులు పోలింగ్ కేంద్రాల ఈవీఎంలను క్రమ పద్ధతిలో తీసుకువచ్చి టేబుల్‌లపై ఉంచుతారు. సూపర్వైజర్ వాటిపై ఉండే ఫలితాల మీటను నొక్కి పార్టీల వారీగా నమోదైన ఓట్ల లెక్క నమోదు చేసుకుంటారు. మైక్రో అబ్జర్వర్ వాటిని పట్టికలో పొందుపరిచి ఆర్ఓకు అందిస్తారు. అన్ని టేబుల్ల లెక్కలను కలిపితే ఓ రౌండ్ ఫలితం వచ్చినట్లు పరిశీలన తర్వాత సంబంధిత ఆర్ఓ పరిశీలకులు ఫలితాన్ని వెల్లడిస్తారు. చివరి రౌండు ఫలితం పూర్తయ్యాక ఎన్నికల సంఘం అభ్యర్థి గెలుపును ప్రకటిస్తుంది. రిటర్నింగ్ అధికారి అభ్యర్థికి గెలుపు ధృవీకరణ పత్రం అందజేస్తారు.

వీవీప్యాట్ల డబ్బాలో అభ్యర్థి గుర్తు..

ఓటర్ ఈవీఎంను నొక్కగానే పక్కనున్న వీవీప్యాడ్ డబ్బాలో సదరు అభ్యర్థి గుర్తుతో ముద్రితమైన చీటీ పడటం ఓటేసిన వారు గమనించి ఉంటారు. నియోజకవర్గంలోని ఏవేని ఐదు పోలింగ్ కేంద్రాల వీవీ ప్యాట్ల చీటీలను చివరిలో లెక్కిస్తారు. ఈవీఎం వీవీ ప్యాట్ల లెక్కను సరిపోల్చేందుకు అలా చేస్తారు. కొన్ని పోలింగ్ కేంద్రాల ఈవీఎంలు ఫలితాల వెల్లడిలో మొరాయిస్తే అప్పుడు వీవీ ప్యాట్ల ఓట్లను (మొదటి స్థానంలోని అభ్యర్థికి రెండో స్థానంలోని అభ్యర్థికి మధ్య తక్కువ ఓట్ల వ్యత్యాసం ఉన్నప్పుడు) లెక్కిస్తారు.

మూడంచేలా విధానంతో పటిష్ట పహారా..

- కౌంటింగ్ సెంటర్ వద్ద జిల్లా ,కేంద్ర పోలీస్ బలగాలతో భారీ బందోబస్తు ఏర్పాటు..
- జిల్లా వ్యాప్తంగా 144 సెక్షన్ అమలు
- సిరిసిల్ల జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్



భద్రతా సిబ్బందికి సూచనలు చేస్తున్న ఎస్పీ అఖిల్ మహాజన్

నవతెలంగాణ - తంగళ్ళపల్లి

మూడంచేలా విధానంతో పటిష్ట భద్రతను కేంద్ర బలగాలు, ఆర్మ్డ్ రిజర్వ్ బలగాలు, స్థానిక పోలీస్ బలగాలతో అసెంబ్లీ ఎన్నికల కౌంటింగ్ కేంద్రాల వద్ద చేపట్టినట్టు. కౌంటింగ్ సెంటర్ వద్ద, జిల్లా వ్యాప్తంగా 144 సెక్షన్ అమలులో ఉంటుందని సిరిసిల్ల జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ అన్నారు. ఆదివారం తంగళ్ళపల్లి మండలం బద్దెనపల్లి గ్రామంలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో సిరిసిల్ల, వేములవాడ నియోజకవర్గలకు సంబంధించి ఓట్ల లెక్కింపు చేపట్టనున్న నేపథ్యంలో ఎస్పీ అఖిల్ మహాజన్, పోలీస్ అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో శనివారం పరిశీలించి భద్రత పరంగా తీసుకోవాల్సిన పలు చర్యలపై సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. తంగళ్ళపల్లి మండలం బద్దెనపల్లి గ్రామంలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో అసెంబ్లీ ఎన్నికల కౌంటింగ్ ఉన్నందున గ్రామాలలో పట్టణాలలో, మండలాలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ప్రశాంతమైన వాతావరణంలో పారదర్శకంగా, నిష్పక్షపాతంగా అసెంబ్లీ ఎన్నికల కౌంటింగ్ సజావుగా నిర్వహించేందుకు ఆదివారం ఉదయం 6 గంటల నుండి సోమవారం ఉదయం 6 గంటల వరకు 144 సెక్షన్ అమలవుతుందన్నారు. 144 సెక్షన్ అమలులో ఉన్నందున నలుగురు కానీ అంతకంటే ఎక్కువమంది కానీ గుంపులు గుంపులుగా తిరగవద్దని, పార్టీ జెండాలు, పార్టీ కండువాలు, గుర్తులు, ప్లకార్డ్స్ ధరించవద్దు, ప్రదర్శించవద్దని, మైకులు, లౌడ్ స్పీకర్లు, ధర్నాలు, రాస్తారోకోలు, ఊరేగింపులకు అనుమతి లేదన్నారు. ఎన్నికల కౌటింగ్ పక్రియ ప్రశాంతంగా జరిగేందుకు ప్రతి ఒక్కరు పోలీసులకు సహకరించలన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో ఎమ్మెల్యేగా పోటీ చేసిన అభ్యర్థులు, కౌంటింగ్ ఏజెంట్లు ఎన్నికల ప్రవర్తన నియమావళిని తప్పకుండా పాటించాలని చెప్పారు. ఎలక్షన్ కమిషన్ జారి చేసిన గుర్తింపు కార్డ్‌లను కలిగి ఉండాలని, గుర్తింపు కార్డ్‌లను కలిగి ఉన్నవారిని మాత్రమే కౌంటింగ్ కేంద్రలోకి అనుమతిస్తామని తెలిపారు. ఆయన వెంట డీఎస్పీ ఉదయ్‌రెడ్డి, స్పెషల్ బ్రాంచ్ సీఐ అనిల్ కుమార్, ఎస్ఐ వెంకటేశ్వర్లు, పృథ్వీధర్‌గౌడ్, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

31వ జాతీయ బాలల సైన్స్ కాంగ్రెస్‌లో విజ్ఞాన్ పాఠశాల విద్యార్థులకు అవార్డు

నవతెలంగాణ - ఎల్లారెడ్డిపేట

ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని విజ్ఞాన్ ఇంగ్లీష్ మీడియం పాఠశాల 8వతరగతి విద్యార్థినులు తోట హసిని, సద్ది సంజనలకు శనివారం బాలల సైన్స్ విభాగంలో జిల్లా విద్యాధికారి రమేష్ చేతుల మీదుగా ప్రశంసా పత్రాలు అందుకున్నారు. బాలల సైన్స్ కాంగ్రెస్ విభాగంలో తోట హసినికి పర్యవరణ వ్యవస్థ, సద్ది సంజన ఆరోగ్యం సామాజిక సాంస్కృతిక పద్ధతులు అనే అంశంపై సర్వే చేసి తమ ప్రతిభను కనబరిచారు. ఈ అవార్డులు రావడానికి సహాయకులు మంగరామ్‌రామ్ ప్రోత్సాహం అందించారు. విద్యార్థులు ఈ ప్రదర్శనలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి 6వ స్థానంలో నిలిచారు. జిల్లా విద్యాధికారి చేతులు మీదుగా ప్రశంసా పత్రాన్ని అందుకున్నారని, ఈ ప్రాజెక్టు ప్రదర్శనలో జిల్లా మొత్తంగా 66 మంది విద్యార్థులు పాల్గొన్నారని పాఠశాల కరస్పాండెంట్ లతీఫ్ తెలిపారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థినులను పాఠశాల కరస్పాండెంట్ లతీఫ్, ప్రిన్సిపాల్ శరత్ కుమార్, పాఠశాల ఉపాధ్యాయులు అభినందించారు.



జిల్లా విద్యాధికారి చేతులమీదుగా ప్రశంసా పత్రం అందుకుంటున్న విద్యార్థిని

బీఎస్ఎఫ్ కమాండర్‌ను సన్మానించిన ఏసీపీ

నవతెలంగాణ - హుజురాబాద్

హుజురాబాద్ శాసనసభ నియోజకవర్గంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎన్నికల విధులు నిర్వహించిన బీఎస్ఎఫ్ అసిస్టెంట్ కమాండెంట్ అనూష కుమార్ పంపాను శనివారం హుజరాబాద్ ఏసీపీ ఎల్.జీవన్‌రెడ్డి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అంకితభావంతో బీఎస్ఎఫ్ జవాన్లు పనిచేశారని, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకపోవడంతో ప్రశాంతంగా జరిగాయని వాటికి జవాన్లు ఎంతో కృషి చేశారని అన్నారు.

